ఇండియన్ పాలిటీ - మైండ్ మ్యాప్ బుక్

INDIAN POLITY MIND MAP

ఆర్టికల్స్, సవరణలు మరియు కేసుల సమగ్ర విశ్లేషణ

ఏప్రిల్ 04 వ తేదీన విడుదల

MRP : ~~₹688/-~~

PRE-ORDER OFFER:

ఆఫర్ ధర: ₹399/-

(+ డెలివరీ ఛార్జీలు ₹60/-)

పుస్తకం యొక్క ప్రత్యేకతలు:

- క్లిష్టమైన అంశాల సరళీ
- వేగవంతమైన పునర్విమర్శ
- మెరుగైన జ్ఞాపకశక్తి
- తులనాత్మక అధ్యయనం
- NEW పూర్తిగా బ్లాక్ & వైట్ ప్రింటింగ్
- NEW మంచి మరియు మన్నికైన బైండింగ్‌తో

ఆర్డర్ చేయడానికి:

8074932776

www.targetgroups123.in

Scan to Join WhatsApp & Telegram GROUPS

Target Groups 123

Follow on Social Media

**Sample pdf కోసం 8074932776 కి "Mind map Sample PDF" అని మెసేజ్ పెట్టండి.

ఇండియన్ పాలిటీ - మైండ్ మ్యాప్ బుక్

INDIAN POLITY MIND MAP

ఆర్టికల్స్, సవరణలు మరియు కేసుల సమగ్ర విశ్లేషణ

ఆర్టికల్ 320: పబ్లిక్ సర్వీస్ కమిషన్ విధులు (Functions)

- Clause (1)- పరీక్షల నిర్వహణ:
  - UPSC సివిల్ సర్వీసెస్ & సెంట్రల్ సర్వీసెస్.
  - SPSC రాష్ట్ర స్థాయి సర్వీసులు.
- Clause (2) నియామక పద్ధతులు Recruitment — నియామకం, ప్రమోషన్లు, బదిలీలు మరియు అభ్యర్థుల ఎంపికపై ప్రభుత్వాన్ని సంప్రదించడం.
- Clause (3) క్రమశిక్షణ చర్యలు (Disciplinary Matters:)
  - ఉద్యోగి తొలగింపు (Removal/Dismissal)
  - ర్యాంక్ తగ్గించడం Reduction in Rank).
  - సస్పెన్షన్ మరియు ఇతర పెనాల్టీలు
- Clause (4)- ఉద్యోగుల న్యాయపరమైన ఖర్చులు మరియు పెన్షన్ క్లెయిమ్స్ పై సలహా ఇవ్వడం.

మినహాయింపులు Exceptions- Clause 5)

1. గవర్నర్ కొన్ని పోస్టులను PSC పరిధి నుండి తప్పించవచ్చు.
   - ఉదాహరణ: Armed Forces, కొన్ని క్లాస్-4 పోస్టులు.
   - గమనిక: రిజర్వేషన్ల అంశం (Art 335) విషయంలో PSC ని సంప్రదించనక్కర్లేదు).

2. సలహా స్వభావం (Nature of Advice- Clause 6)
   - Non-Binding: PSC-ఇచ్చే సలహాను ప్రభుత్వం పాటించకపోవచ్చు.
   - Condition: కానీ, పాటించకపోతే దానికి గల కారణాలను పార్లమెంట్/ అసెంబ్లీకి వివరించాలి.

3. కేసులు
   - A.N. D'Silva vs Union of India (1962): PSC ని సంప్రదించడం తప్పనిసరి (Mandatory), కానీ వారి సలహా పాటించడం ఆప్షనల్.
   - State of UP vs Manbodhan Lal (1957): PSC ని సంప్రదించకపోయినా తీసుకున్న నిర్ణయాలా నిర్ణయం చెల్లుతుంది (Valid).
   - Union of India vs Tulsiram Patel (1985): అత్యవసర పరిస్థితుల్లో (దేశ భద్రత వంటివి) PSC ని సంప్రదించకుండానే ఉద్యోగిని తొలగించవచ్చు

1861 భారతీయ మండలి చట్టం కేంద్ర అంశం: చట్టనిర్మాణంలో భారతీయుల ప్రవేశం

- నేపథ్యం Background
  - పరిణామం: 1857 తిరుగుబాటు తర్వాత, భారతదేశ పరిపాలన నేరుగా బ్రిటిష్ కిరీటం చేతుల్లోకి వచ్చింది (1858 చట్టం ద్వారా).
  - ఉద్దేశ్యం: పరిపాలన, ముఖ్యంగా చట్టనిర్మాణ ప్రక్రియలో భారతీయుల సహకారం తీసుకోవాలన్న బ్రిటిష్ ప్రభుత్వ ఆలోచన.
  - వైస్రాయ్ లార్డ్ కానింగ్ (Lord Canning) కాలంలో ఈ చట్టం అమల్లోకి వచ్చింది.
- 2. ప్రధాన నిబంధనలు (Main Provisions)
  - లెజిస్లేటివ్ కౌన్సిల్ విస్తరణ:
    - వైస్రాయ్ కౌన్సిల్కు 6 నుండి 12 మంది అనధికార సభ్యులను (Non Official Members) నామినేట్ చేయడానికి అవకాశం కల్పించారు.
    - చారిత్రక మొట్టం: తొలిసారిగా భారతీయులను నామినేట్ చేయడానికి అవకాశం కల్పించారు.
    - మొదటి భారతీయ సభ్యులు: బెనారస్ రాజా, పాటియాలా మహారాజా, సర్ దినకర్ రావ్,
  - అధికారాల వికేంద్రీకరణ (Decentralisation)
    - బొంబాయి, మద్రాస్ వంటి ప్రావిన్సులకు తిరిగి చట్టాలు చేసుకునే అధికారాన్ని ఇచ్చారు.
    - దీని ద్వారా ప్రావిన్షియల్ లెజిస్లేటివ్ కౌన్సిల్స్ ఏర్పడ్డాయి.
  - పరిమితులున్న అధికారాలు
    - నామినేట్ అయిన సభ్యులు కేవలం చట్టాలపై చర్చించగలరు.
    - ఆర్థిక విషయాలు (Finance) మరియు బడ్జెట్ పై చర్చించే హక్కు వారికి లేదు.
- 3. ప్రాముఖ్యత (Significance)
  - భారతీయుల భాగస్వామ్యం: చట్టనిర్మాణ ప్రక్రియలో భారతీయులను చేర్చిన మొట్టమొదటి చట్టం ఇదే.
  - పునాది: భారతదేశంలో ప్రాతినిధ్య సంస్థల ఏర్పాటుకు ఇది తొలి అడుగు.
  - భవిష్యత్ చట్టాలకు మార్గం: 1892, 1909, 1919, 1935 చట్టాలకు ఇది పునాది వేసింది.
- పరిమితులు (Limitations)
  - తోలుబొమ్మ పాత్ర (Puppet Role): నామినేట్ అయిన భారతీయ సభ్యులకు నిజమైన అధికారాలు లేవు; వారి పాత్ర కేవలం సలహా పూర్వకమైనది.
  - వైస్రాయ్ అధిపత్యం: తుది నిర్ణయాధికారం మరియు వీటో అధికారం వైస్రాయ్ చేతిలోనే ఉండేది.
  - శ్రీ ఆర్థిక నియంత్రణ లేదు: అత్యంత కీలకమైన ఆర్థిక అంశాలపై చర్చించే హక్కు భారతీయులకు ఇవ్వలేదు.

★ క్విక్ రివిజన్ నోట్స్

★ ప్రతి ఆర్టికల్ కి సంబంధిత రాజ్యాంగ సవరణలు మరియు కేసులు

★ బిగినర్ నుండి అడ్వాన్స్ ఫ్రెండ్లీ డిజైన్

ఇండియన్ పాలిటీ - మైండ్ మ్యాప్ బుక్ INDIAN POLITY MIND MAP
ఆర్టికల్స్, సవరణలు మరియు కేసుల సమగ్ర విశ్లేషణ
Target Groups 123

Follow on Social Media:
Contact : 8074932776

పాలిటీ మైండ్ మ్యాప్స్ - ప్రయోజనాలు

1. క్లిష్టమైన అంశాల సరళీకరణ

- పాలిటీలో ఆర్టికల్స్, సవరణలు (Amendments), మరియు సుప్రీంకోర్టు తీర్పులు ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయి. మైండ్ మ్యాప్స్ వాడటం వల్ల:
- భారీ సమాచారాన్ని చిన్న చిన్న విభాగాలుగా విడగొట్టవచ్చు.
- రాజ్యాంగంలోని వివిధ భాగాల మధ్య ఉన్న సంబంధాన్ని (Interlinking) సులభంగా అర్థం చేసుకోవచ్చు.
- ఉదాహరణకు: 'రాష్ట్రపతి' అధికారాలను ఒకే పేజీలో విభజించి చూడటం వల్ల గందరగోళం ఉండదు.

2. వేగవంతమైన పునర్విమర్శ (Quick Revision)

- పరీక్షకు కొన్ని రోజుల ముందు వందల పేజీల నోట్స్ చదవడం సాధ్యం కాదు.
- మైండ్ మ్యాప్స్ ద్వారా పూర్తి చాప్టర్ను కేవలం 5-10 నిమిషాల్లో రివైజ్ చేయవచ్చు.
- ఇది మీ సమయాన్ని ఆదా చేయడమే కాకుండా, చివరి నిమిషంలో ఒత్తిడిని తగ్గిస్తుంది.

3. మెరుగైన జ్ఞాపకశక్తి (Visual Retention)

- మన మెదడు టెక్స్ట్ కంటే చిత్రాలను, గ్రాఫ్స్‌లను ఎక్కువ కాలం గుర్తుంచుకుంటుంది.
- హైరార్కీ (Hierarchy) పద్ధతిలో సమాచారాన్ని అమర్చడం వల్ల మెదడులో ఆ డేటా ఒక క్రమ పద్ధతిలో స్టోర్ అవుతుంది.
- పరీక్ష హాలులో సమాధానం గుర్తుకు రానప్పుడు, ఆ మైండ్ మ్యాప్ చిత్రం కళ్ల ముందు కదలాడి ఆన్సర్ గుర్తించానికి సహాయపడుతుంది.



4. తులనాత్మక అధ్యయనం (Comparative Study)

- పాలిటీలో పోలికలు చాలా ముఖ్యం.
- కేంద్ర ప్రభుత్వం - రాష్ట్ర ప్రభుత్వం
- లోక్ సభ రాజ్యసభ
- ప్రాథమిక హక్కులు - ఆదేశిక సూత్రాలు

ఇలాంటి అంశాలను పక్కపక్కనే బ్రాంచింగ్ (Branching) పద్ధతిలో రాసుకోవడం వల్ల రెండింటి మధ్య తేడాలు స్పష్టంగా తెలుస్తాయి.

5. నోట్స్ తయారీలో సౌలభ్యం

- పెద్ద పెద్ద పేరాలు రాయాల్సిన అవసరం లేదు. కేదలం కీ-వర్డ్స్ (Key Words) ఉపయోగిస్తే సరిపోతుంది.
- కొత్తగా ఏదైనా కరెంట్ అఫైర్స్ పాయింట్ (ఉదాహరణకు: కొత్త సవరణ లేదా తీర్పు) యాడ్ చేయాలంటే, సంబంధిత బ్రాంచ్ దగ్గర సులభంగా రాసుకోవచ్చు.

To order Books Online Visit: www.targetgroups123.in

To order Offline What'sApp : 8074932776

గమనిక : మీకు వాట్సాప్ స్టేటస్ ద్వారా ఎగ్జామ్స్ కి సంబంధించిన అప్డేట్స్ తెలియాలంటే మా నెంబర్ 8074932776 Save చేసుకొని, మాకు మీ పేరు, జిల్లా పేరు పంపండి మేము Save చేసుకుంటాము అపుడు మాత్రమే మా స్టేటస్ మీరు చూడగలరు.

Scan the QR Code to Join Our WhatsApp & Telegram GROUPS

₹ 688/-

Upcoming చాప్టర్ వైస్ బిట్స్ బ్యాంక్స్

★ అన్ని తెలుగు & ఇంగ్లీష్ మీడియం లో ఉంటాయి.

★ అన్ని బిట్స్ కి ఎక్స్ప్లనేషన్ ఉంటుంది.









UPSC సివిల్ సర్వీసెస్ & సెంట్రల్ సర్వీసెస్

SPSC రాష్ట్ర స్థాయి సర్వీసులు

Upcoming చాప్టర్ వైస్ బిట్స్ బ్యాంక్స్

★ అన్ని తెలుగు & ఇంగ్లీష్ మీడియం లో ఉంటాయి.

★ అన్ని బిట్స్ కి ఎక్స్ప్లనేషన్ ఉంటుంది.









UPSC సివిల్ సర్వీసెస్ & సెంట్రల్ సర్వీసెస్

SPSC రాష్ట్ర స్థాయి సర్వీసులు

ఈ బుక్ గురించి రచయిత మాటల్లో

- నేను ఈ పుస్తకం రాయడానికి ప్రతి నెల డబ్బులు ఇచ్చి నన్ను ప్రోత్సహించిన దాదాపు 200 మంది పైచిలుకు అభ్యర్థులందరికీ నా కృతజ్ఞతలు.... మీరందరూ ఆ దేవుడు, నా కుటుంబం సభ్యులు తర్వాత నాకు జీవితాన్ని ఇచ్చినవారు.
- ఈ పుస్తకం నేను ఎగ్జామ్ ముందు ప్రతి ఆర్టికల్ మిస్ అవ్వకుండా కళ్ళు చూసిన వెంటనే దాన్ని గుర్తుపెట్టుకునేలాగా రాశాను ఆ విషయం మీకు ఈ బుక్ లో చూసిన వెంటనే మీకు అర్థమవుతుంది.
- నేను ఈ బుక్ లో ప్రతి ఆర్టికల్ కి దానికి సంబంధించిన రాజ్యాంగ సవరణలు మరియు వాటికీ సంబంధించిన జడ్జిమెంట్స్ కూడా ఇచ్చాను.
- ఇలా ఆర్టికల్ వైస్ చదివినప్పుడు మీకు బాగా గుర్తుంటాయి ఇదంతా కంప్లీట్ అయిన తర్వాత మళ్లీ నేను బుక్ లాస్ట్ లో భాగాలవారిగా జడ్జిమెంట్స్ & రాజ్యాంగ సవరణలు అన్ని ఇచ్చాను.
- మీరు ఏ సార్ దగ్గర కోచింగ్ తీసుకున్నారో ఆ బుక్ పూర్తిగా చదివిన తర్వాత మన బుక్ క్విక్ రివిజన్ కోసం పెట్టుకున్నారు అంటే చాలా మంచిగా ఉపయోగపడుతుంది.
- నాకు పూర్తి నమ్మకం ఉంది ఈ బుక్ మీకు వంద శాతం ఉపయోగపడుతుందని.
- మన బుక్ మీకు నచ్చితే పదిమందికి చెప్పండి నచ్చకపోతే వాటి కారణాలు నాకు వాట్సాప్ **8074932776** కి మెసేజ్ పెట్టండి.

ఇట్లు

మీకు ఎప్పుడూ తోడుగా ఉండే మీ అన్నయ్య

"మహమ్మద్ యాసీన్".

Target groups 123

విషయ సూచిక - INDEX

1. **ఆవిర్భావం (Evolution)** **Page- 1-24**
   - బ్రిటిష్ చట్టాలు (British Acts): 1773 to 1947
   - రాజ్యాంగ పరిషత్, భాగాలు, షెడ్యూల్స్ (Constituent Assembly, Parts, Schedules)
2. **స్వభావం (Nature)** **Page- 25-61**
   1. ముఖ్య లక్షణాలు
   2. పీఠిక (Preamble)
   3. భారతదేశం మరియు దాని భూభాగం (India and its Territory)
   4. పౌరసత్వం (Citizenship)
   5. ప్రాథమిక హక్కులు (Fundamental Rights)
   6. ఆదేశిక సూత్రాలు (Directive Principles)
   7. ప్రాథమిక విధులు (Fundamental Duties)
3. **ప్రభుత్వాలు (Governments)** **Page- 62-145**
   1. రాష్ట్రపతి
   2. కేంద్ర ప్రభుత్వం -> లోక్ సభ & రాజ్యా సభ
   3. రాష్ట్ర ప్రభుత్వం -> శాసన సభ & శాసన మండలి
4. **న్యాయ వ్యవస్థ (Judiciary)** **Page- 146-188**
   1. సుప్రీం కోర్ట్
   2. హై కోర్ట్
   3. సివిల్ కోర్ట్
5. **కేంద్ర పాలిత ప్రాంతాలు** **Page- 189-194**
6. **కేంద్ర-రాష్ట్ర సంబంధాలు** **Page- 195-281**
   1. Part XI - కేంద్ర - రాష్ట్రాల మధ్య సంబంధాలు
   2. Part XII - ఆర్థిక వ్యవహారాలు, ఆస్తి, ఒప్పందాలు మరియు దావాలు
   3. Part XIII - భారత భూభాగంలో వర్తక, వాణిజ్య మరియు అంతర్రాష్ట్ర సంబంధాలు
   4. Part XIV - కేంద్ర మరియు రాష్ట్రాల పరిధిలోని సర్వీసులు
   5. Part XIVA - ట్రిబ్యునళ్లు
7. **స్థానిక సంస్థలు (Local Bodies)** **Page- 282-352**
   1. Part IX - పంచాయతీలు (Panchayats)
   2. Part IX A - మున్సిపాలిటీలు (Municipalities)
   3. Part IX B - సహకార సంఘాలు (Co-operative Societies)
   4. Part X - షెడ్యూల్డ్ ప్రాంతాలు (Scheduled Areas)

Target groups 123

8. **ఎన్నికల సంఘం (Election Commission) - Part 15** **Page- 353-361**
9. **కొన్ని వర్గాల వారికి ప్రత్యేక నిబంధనలు -Part 16** **Page- 362-372**
10. **అధికార భాషలు (Official Languages) - Part 17** **Page- 373-380**
11. **అత్యవసర అధికారాలు (Emergency Provisions) - Part 18** **Page- 381-388**
12. **ఇతర అంశాలు (Miscellaneous) - Part 19** **Page- 389-393**
13. **రాజ్యాంగ సవరణలు - Part 20** **Page- 394-398**
14. **తాత్కాలిక పరివర్తన నిబంధనలు- Part 21** **Page- 399-412**
15. **సంక్షిప్త నామం, హిందీ అనువాదం - Part 22** **Page- 413-414**
16. **రాజ్యాంగ, రాజ్యాంగేతర సంస్థలు** **Page- 415-438**
    - **Constitutional:** ECI, UPSC, SPSC, FC, GST Council, NCSC, NCST, NCBC, CAG, Attorney General, Advocate General.
    - **Statutory/Non-Constitutional:** NHRC, SHRC, CIC, SIC, CVC, Lokpal/Lokayukta, NCW, NGT, Niti Aayog, NDC, CBI.
17. **ఆంధ్ర ప్రదేశ్ & తెలంగాణ కమిషన్స్** **Page- 439-451**
    1. Women's Commission
    2. BC Commission
    3. Minority Commission
    4. SC Commission
    5. ST Commission
18. **ఇతర సంస్థలు** **Page- 451-464**
    1. Niti Aayog
    2. ED
    3. Civil Services
    4. CBI
    5. NDC
19. **TABLES (Lists)** **Page- 465-502**
    1. భారత రాష్ట్రపతుల జాబితా
    2. భారత ఉప రాష్ట్రపతుల జాబితా
    3. ప్రధాన మంత్రుల & ఉప ప్రధాన మంత్రుల జాబితా
    4. లోక్ సభ స్పీకర్ల జాబితా
    5. రాజ్యసభ చైర్మన్ల జాబితా
    6. లోక్ సభ రాష్ట్రాల వారి సీట్ల సంఖ్యా
    7. రాజ్య సభ రాష్ట్రాల వారి సీట్ల సంఖ్యా

Target groups 123

8. ఫెడరేల్ కోర్ట్ & సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తుల జాబితా
9. ఆంధ్ర & ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ల జాబితా
10. తెలంగాణ గవర్నర్ల జాబితా
11. ఆంధ్ర & ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రుల జాబితా
12. తెలంగాణ ముఖ్య మంత్రుల జాబితా (1952-56 & 2014 తరవాత)
13. తెలంగాణ స్పీకర్ల జాబితా (1952-56 & 2014 తరువాత)
14. ఆంధ్ర & ఆంధ్ర ప్రదేశ్ స్పీకర్ల జాబితా
15. రాజ్యాంగబద్ధ సంస్థలు - అధిపతులు
16. చట్టబద్ధ సంస్థలు - అధిపతులు
17. కార్యనిర్వాహక సంస్థలు
18. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్థాయి అధిపతులు
19. తెలంగాణ రాష్ట్ర స్థాయి అధిపతులు
20. భాగాల వారి ల్యాండ్ మార్క్ జడ్జిమెంట్స్ **Page-503-570**
21. భాగాల వారి రాజ్యాంగ సవరణలు **Page-571-607**
22. రాజకీయ పార్టీలు - గుర్తులు, స్థాపన **Page-608-617**
23. ఒత్తిడి సమూహాలు (Pressure Groups) **Page 618-622**

Target groups 123

Copyright & Disclaimer

© Reserved by Publishers

No part of this publication may be reproduced, stored, or transmitted in any form (electronic, mechanical, photocopying, or otherwise) without prior written permission from the publishers. While every effort has been made to ensure accuracy, this book is sold for **reference purposes only**. The authors and publishers hold no legal responsibility for any errors, omissions, or damages resulting from the use of this information. If any mistakes are found, the publishers will be obliged to correct them in future editions upon notice.

ఈస్ట్ ఇండియా కంపెనీ వ్యవహారాలను నియంత్రించాల్సిన అవసరం

- I. బెంగాల్‌లో ద్వంద్వ ప్రభుత్వం (1765)
  - ఏర్పాటు: రాబర్ట్ క్లైవ్ ద్వారా స్థాపించబడింది.
  - స్వభావం:
    - కంపెనీ: అధికారం ఉంది, కానీ బాధ్యత లేదు (పన్ను వసూలు చేసే దివానీ హక్కులు).
    - నవాబు: బాధ్యత ఉంది, కానీ అధికారం లేదు (పరిపాలన, న్యాయం).
  - ఫలితం:
    - విపరీతమైన అవినీతి: కంపెనీ అధికారులు మరియు భారతీయ అధికారులు ఇద్దరూ అవినీతిపరులయ్యారు.
    - పరిపాలన పతనం: ప్రజల సంక్షేమం పూర్తిగా విస్మరించబడింది.
- II. బ్రిటన్‌లో పెరిగిన ఒత్తిడి
  - రాజకీయ కారణాలు:
    - కంపెనీ అధికారులు ("నబోబులు") భారతదేశం నుండి సంపాదించిన అపారమైన సంపదతో తిరిగి వచ్చారు.
    - ఈ సంపదతో వారు బ్రిటిష్ పార్లమెంటులో సీట్లు కొనుగోలు చేశారు.
    - భారత సంపదతో బ్రిటిష్ రాజకీయాలను శాసిస్తారనే భయం రాజకీయ నాయకులలో ఏర్పడింది.
  - వ్యాపారుల అసూయ:
    - కంపెనీ పొందుతున్న అధిక లాభాలను చూసి ఇతర బ్రిటిష్ వ్యాపారులు అసూయపడ్డారు.
    - భారతదేశంతో వాణిజ్యంపై కంపెనీ గుత్తాధిపత్యాన్ని వారు వ్యతిరేకించారు.
  - ఆర్థికవేత్తల విమర్శ:
    - ఆడమ్ స్మిత్ తన "ది వెల్త్ ఆఫ్ నేషన్స్" పుస్తకంలో కంపెనీ గుత్తాధిపత్యాన్ని తీవ్రంగా విమర్శించారు.
    - స్వేచ్ఛా వాణిజ్య సిద్ధాంతాలు ప్రాచుర్యం పొందాయి.
- III. తక్షణ కారణం: కంపెనీ ఆర్థిక సంక్షోభం
  - పరిస్థితి: అవినీతి, యుద్ధాల కారణంగా కంపెనీ దివాలా తీసే అంచుకు చేరుకుంది.
  - అభ్యర్థన: కంపెనీ బ్రిటిష్ ప్రభుత్వానికి £1,000,000 రుణం కోసం దరఖాస్తు చేసుకుంది.
  - అవకాశం: ఈ రుణాన్ని ఆసరాగా చేసుకుని, కంపెనీ వ్యవహారాలను నియంత్రించడానికి మరియు సంస్కరించడానికి బ్రిటిష్ పార్లమెంటుకు అవకాశం లభించింది.
- తుది ఫలితం:
  - 1773 రెగ్యులేటింగ్ చట్టం (కంపెనీ కార్యకలాపాలపై బ్రిటిష్ పార్లమెంటు చేసిన మొట్టమొదటి ముఖ్యమైన నియంత్రణ చట్టం)

భారత రాజకీయ వ్యవస్థ అధ్యయనం

1. రాజ్యాంగం (Constitution)
   - అర్థం: దేశానికి అత్యున్నతమైన మరియు మౌలికమైన చట్టం (Supreme Law). ఇది దేశ పాలనకు ఒక 'నియమావళి'.
   - ప్రధానాంశాలు:
     - ప్రభుత్వ స్వరూపం (Structure of Government).
     - ప్రభుత్వ మూడు అంగాలు (Three Organs):
       - శాసన వ్యవస్థ (Legislature)
       - కార్యనిర్వాహక వ్యవస్థ (Executive)
       - న్యాయ వ్యవస్థ (Judiciary)
     - ఈ అంగాల అధికారాలు, విధులు మరియు పరిమితులు.
     - పౌరుల హక్కులు, బాధ్యతలు మరియు ఆదేశిక సూత్రాలు.
   - తత్వం (Philosophy): — ఇది కేవలం చట్టాల సమాహారం కాదు, ఒక దేశం యొక్క ఆత్మ మరియు ఆదర్శాలను (ఉదా: న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం) ప్రతిబింబించే 'జీవమున్న పత్రం' (A Living Document).
   - సమాధానమిచ్చే ప్రశ్నలు: 'ఏమిటి?' (What is the framework?) మరియు 'ఎందుకు?' (Why these principles?).

2. రాజకీయ వ్యవస్థ (Polity)
   - అర్థం: రాజ్యాంగం నిర్దేశించిన చట్రం యొక్క ఆచరణాత్మక, క్రియాశీలక రూపం. రాజ్యాంగం 'సిద్ధాంతం' అయితే, రాజకీయ వ్యవస్థ దాని 'ఆచరణ'.
   - ప్రధానాంశాలు:
     - రాజ్యాంగబద్ధ సంస్థలు:
       - పార్లమెంట్, రాష్ట్రపతి, ప్రధానమంత్రి, మంత్రిమండలి.
       - సుప్రీంకోర్టు, హైకోర్టులు.
       - ఎన్నికల సంఘం, UPSC వంటివి.
     - రాజకీయ ప్రక్రియలు:
       - ఎన్నికలు, రాజకీయ పార్టీలు, ప్రభుత్వ ఏర్పాటు.
       - పౌర సమాజం (Civil Society), మీడియా, మరియు ఒత్తిడి బృందాల (Pressure Groups) పాత్ర.
   - ఉదాహరణ (Analogy):
     - రాజ్యాంగం: మానవ శరీరానికి 'అస్థిపంజరం' లాంటిది.
     - రాజకీయ వ్యవస్థ: ఆ అస్థిపంజరానికి 'రక్తం, మాంసం, నరాలతో' పనిచేసే పూర్తి 'శరీరం'.
   - సమాధానమిచ్చే ప్రశ్నలు: 'ఎవరు?' (Who are the actors?) మరియు 'ఎలా?' (How does the system function?).

3. పరిపాలన (Governance)
   - అర్థం: రాజకీయ వ్యవస్థ ద్వారా నిర్ణయాలు తీసుకుని, వాటిని అమలు చేసే 'ప్రక్రియ' మరియు 'కార్యాచరణ'.
   - ప్రధానాంశాలు:
     - విధాన రూపకల్పన (Policy Making).
     - చట్టాల అమలు (Implementation of Laws).
     - ప్రజా సేవలను అందించడం (Delivery of Public Services).
     - ప్రజా సంక్షేమం మరియు అభివృద్ధిని సాధించడం.
   - సుపరిపాలన (Good Governance) లక్ష్యాలు:
     - పారదర్శకత (Transparency)
     - జవాబుదారీతనం (Accountability)
     - ప్రజా భాగస్వామ్యం (Participation)
     - సామర్థ్యం (Efficiency)
     - చట్టబద్ధ పాలన (Rule of Law)
   - సమాధానమిచ్చే ప్రశ్న: 'కార్యాచరణ' (The actual action and its result).

ఈ మూడింటి మధ్య సంబంధం మరియు చారిత్రక ప్రాముఖ్యత

ఈ మూడు భావనలు విడదీయరానివి మరియు ఒకదానిపై ఒకటి ఆధారపడినవి.

వాటి మధ్య ఉన్న కార్యకారణ సంబంధాన్ని ఈ క్రమంలో అర్థం చేసుకోవచ్చు: రాజ్యాంగం (ఆత్మ/సిద్ధాంతం) → రాజకీయ వ్యవస్థ (శరీరం/నిర్మాణం) → పరిపాలన (పని/కార్యాచరణ)

భారతదేశ చరిత్ర ఈ క్రమానికి ఒక గొప్ప ఉదాహరణ.


1773 రెగ్యులేటింగ్ చట్టం
నేపథ్యం (Background)
1757 ప్లాసీ & 1764 బక్సర్ యుద్ధాల తర్వాత కంపెనీ అధికారం పెరగడం.
1765లో బెంగాల్, బీహార్, ఒడిశాలపై "దీవానీ హక్కులు" పొందడం.
కంపెనీలో అవినీతి, ఆర్థిక దివాలా పెరగడం.
బ్రిటిష్ ప్రభుత్వం కంపెనీని నియంత్రించాలని భావించడం.
ప్రధాన నిబంధనలు (Main Provisions)
పదవి మార్పు:
బెంగాల్ గవర్నర్ → గవర్నర్-జనరల్ ఆఫ్ బెంగాల్.
మొదటి గవర్నర్ జనరల్: వారెన్ హేస్టింగ్స్.
కార్యనిర్వాహక మండలి (Executive Council):
గవర్నర్-జనరల్‌కు సహాయంగా 4 సభ్యుల కౌన్సిల్ ఏర్పాటు.
నిర్ణయాలు మెజారిటీ ఓటుపై ఆధారపడతాయి.
సుప్రీం కోర్టు ఏర్పాటు:
1774లో కలకత్తాలో సుప్రీం కోర్టు స్థాపన.
మొదటి ప్రధాన న్యాయమూర్తి: సర్ ఎలిజా ఇంపీ.
కేంద్రీకృత పాలన: — మద్రాస్, బాంబే గవర్నర్లు బెంగాల్ గవర్నర్-జనరల్‌కు లోబడి ఉండాలి (ముఖ్యంగా విదేశీ వ్యవహారాల్లో).
పార్లమెంట్ నియంత్రణ: — కంపెనీ యొక్క రెవెన్యూ, పౌర, సైనిక వ్యవహారాలను బ్రిటిష్ ప్రభుత్వానికి నివేదించాలి.
ప్రాముఖ్యత (Significance)
భారతదేశంలో కంపెనీ వ్యవహారాలను నియంత్రించడానికి బ్రిటిష్ పార్లమెంట్ చేసిన మొదటి ముఖ్యమైన చట్టం.
భారతదేశంలో కేంద్రీకృత పరిపాలనకు పునాది వేసింది.
కంపెనీ రాజకీయ, పరిపాలనా విధులను అధికారికంగా గుర్తించింది.
తదుపరి చట్టాలకు (పిట్స్ ఇండియా చట్టం 1784) మార్గం సుగమం చేసింది.
పరిమితులు (Limitations)
గవర్నర్-జనరల్‌కు తన కౌన్సిల్‌పై వీటో అధికారం లేకపోవడం.
గవర్నర్-జనరల్ మరియు సుప్రీం కోర్టు మధ్య అధికార పరిధిపై స్పష్టత లేకపోవడం, ఇది విభేదాలకు దారితీసింది.
అవినీతిని పూర్తిగా అరికట్టడంలో విఫలమైంది.


1892 భారతీయ మండల చట్టం
కేంద్ర అంశం: పరిమిత ప్రాతినిధ్యం & ఎన్నికల సూత్రం ప్రారంభం
నేపథ్యం
ముఖ్య పరిణామం: 1885లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (INC) స్థాపన.
INC డిమాండ్లు :
లెజిస్లేటివ్ కౌన్సిల్స్‌లో భారతీయుల సంఖ్య పెంచాలి.
బడ్జెట్‌పై చర్చించే హక్కు ఇవ్వాలి.
ప్రభుత్వాన్ని ప్రశ్నించే అధికారం కావాలి.
ఫలితం: కాంగ్రెస్ నుండి పెరుగుతున్న ఒత్తిడి కారణంగా బ్రిటిష్ ప్రభుత్వం ఈ చట్టాన్ని ప్రవేశపెట్టింది.
ప్రధాన నిబంధనలు
కౌన్సిల్స్ విస్తరణ: సెంట్రల్ మరియు ప్రావిన్షియల్ లెజిస్లేటివ్ కౌన్సిల్స్‌లో అనధికార సభ్యుల (non-official members) సంఖ్యను పెంచారు.
ఎన్నికల సూత్రం పరిచయం:
మొట్టమొదటిసారిగా "పరోక్ష ఎన్నికల" (Indirect Election) పద్ధతిని ప్రవేశపెట్టారు.
అధికారికంగా "నామినేషన్" అని పిలిచినప్పటికీ, జిల్లా బోర్డులు, మునిసిపాలిటీలు, విశ్వవిద్యాలయాల సిఫార్సుల మేరకు సభ్యులను నియమించే పద్ధతి మొదలైంది.
కౌన్సిల్స్ అధికారాల పెంపు:
బడ్జెట్‌పై చర్చించే హక్కు: సభ్యులకు వార్షిక బడ్జెట్‌పై చర్చించే అధికారం ఇచ్చారు.
ప్రశ్నలు అడిగే హక్కు: ప్రభుత్వాన్ని ప్రశ్నలు అడిగే హక్కు కల్పించారు.
అధికారాలపై పరిమితులు:
బడ్జెట్‌పై ఓటు వేసే అధికారం లేదా సవరణలు ప్రతిపాదించే అధికారం లేదు.
అనుబంధ ప్రశ్నలు అడిగే హక్కు లేదు.
ప్రాముఖ్యత
ఎన్నికల బీజం: భారతదేశంలో ప్రాతినిధ్య ఎన్నికల వ్యవస్థకు ఇది తొలి అడుగు.
ఆర్థిక చర్చ: భారతీయులకు మొదటిసారిగా దేశ ఆర్థిక వ్యవహారాలపై (బడ్జెట్) చర్చించే అవకాశం లభించింది.
భవిష్యత్ చట్టాలకు పునాది: ఇది 1909 మార్లే-మింటో సంస్కరణలకు మార్గం సుగమం చేసింది.
పరిమితులు
నామమాత్రపు ప్రాతినిధ్యం: పెంచినప్పటికీ, భారతీయ సభ్యుల సంఖ్య చాలా తక్కువగానే ఉంది.
వాస్తవ అధికారాలు లేవు: బడ్జెట్‌పై చర్చ ఉన్నా, ఓటు వేసే అధికారం లేకపోవడం వల్ల అది ప్రభావహీనంగా మారింది.
అసంపూర్ణ హక్కు: అనుబంధ ప్రశ్నలు అడగలేకపోవడం వల్ల ప్రభుత్వాన్ని జవాబుదారీగా నిలబెట్టడం సాధ్యపడలేదు.
అంతిమ అధికారం: పూర్తి అధికారం వైస్రాయ్ మరియు బ్రిటిష్ ప్రభుత్వం చేతిలోనే కేంద్రీకృతమై ఉంది.

1935 భారత ప్రభుత్వ చట్టం

కేంద్ర అంశం: ఆధునిక భారత రాజ్యాంగానికి బ్లూప్రింట్

పరిచయం

- ఆధారం: సైమన్ కమిషన్ నివేదిక, రౌండ్ టేబుల్ సమావేశాల చర్చల ఫలితంగా ఈ చట్టం రూపొందించబడింది.
- స్వరూపం: ఇది చాలా విస్తృతమైన చట్టం (321 ఆర్టికల్స్, 10 షెడ్యూల్స్).
- ప్రాముఖ్యత: ప్రస్తుత భారత రాజ్యాంగానికి అతిపెద్ద మూలాధారంగా పనిచేసింది.

ముఖ్య నిబంధనలు

- అఖిల భారత సమాఖ్య (All-India Federation):
  - బ్రిటిష్ ఇండియా ప్రావిన్సులు మరియు స్వదేశీ సంస్థానాలతో ఒక సమాఖ్యను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది.
  - ఫలితం: స్వదేశీ సంస్థానాలు చేరడానికి నిరాకరించడంతో ఈ సమాఖ్య ఎన్నడూ ఏర్పడలేదు.
- ప్రాంతీయ స్వయంప్రతిపత్తి (Provincial Autonomy):
  - ప్రావిన్సులలో ద్వంద్వ పాలన (Dyarchy) ను రద్దు చేసి, బాధ్యతాయుత ప్రభుత్వాలను ఏర్పాటు చేశారు.
  - ప్రావిన్సులకు తమ పరిధిలోని అంశాలపై చట్టాలు చేసే అధికారం కల్పించారు.
- కేంద్రంలో ద్వంద్వ పాలన (Dyarchy at the Centre):
  - ప్రావిన్సులలో రద్దు చేసిన ద్వంద్వ పాలనను కేంద్ర స్థాయిలో ప్రవేశపెట్టారు.
  - రిజర్వ్డ్ సబ్జెక్ట్స్: (రక్షణ, విదేశీ వ్యవహారాలు) - వైస్రాయ్ నియంత్రణలో.
  - ట్రాన్స్ఫర్డ్ సబ్జెక్ట్స్: - మంత్రుల సలహా మేరకు వైస్రాయ్ నియంత్రణలో.
- వ్యవస్థల ఏర్పాటు:
  - ఫెడరల్ కోర్టు: ఢిల్లీలో ఒక ఫెడరల్ కోర్టును ఏర్పాటు చేశారు (ఇదే 1950లో సుప్రీంకోర్టుగా మారింది).
  - రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI): దేశ ద్రవ్య, పరపతి విధానాలను నియంత్రించడానికి RBIని స్థాపించారు.
- ప్రత్యేక నియోజకవర్గాల విస్తరణ — ముస్లింలు, సిక్కులతో పాటు దళితులు (Depressed Classes), మహిళలు మరియు కార్మికులకు కూడా ప్రత్యేక నియోజకవర్గాలను విస్తరించారు.

ప్రాముఖ్యత

- రాజ్యాంగ మూలం: మన రాజ్యాంగంలోని సమాఖ్య విధానం, గవర్నర్ పదవి, పబ్లిక్ సర్వీస్ కమిషన్లు వంటి అనేక అంశాలు ఈ చట్టం నుండే గ్రహించబడ్డాయి.
- ప్రజాస్వామ్య పునాది: ప్రావిన్సులలో బాధ్యతాయుత ప్రభుత్వాల ఏర్పాటు, ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఆధునిక ప్రజాస్వామ్యానికి పునాదులు వేసింది.

లోపాలు

- గవర్నర్ల ఆధిపత్యం: గవర్నర్/వైస్రాయ్‌లకు ఉన్న విశేష అధికారాల వల్ల ప్రాంతీయ స్వయంప్రతిపత్తి నామమాత్రంగానే మిగిలింది.
- విభజన రాజకీయాలు: ప్రత్యేక నియోజకవర్గాలను విస్తరించడం ద్వారా బ్రిటిష్ వారి "విభజించి పాలించు" విధానం మరింత బలపడింది.
- ఓటు హక్కు: ఓటు హక్కు జనాభాలో కేవలం 10% మందికి మాత్రమే పరిమితం చేయబడింది.
- సమాఖ్య వైఫల్యం: సమాఖ్య ఏర్పాటు కాకపోవడం ఈ చట్టం యొక్క అతిపెద్ద వైఫల్యం.


1947 భారత స్వాతంత్ర్య చట్టం
కేంద్ర అంశం: బ్రిటిష్ పాలన ముగింపు & రెండు స్వతంత్ర దేశాల ఆవిర్భావం
పరిచయం
ఆమోదం: బ్రిటిష్ పార్లమెంట్ 18 జూలై 1947న ఆమోదించింది.
అమలు: 15 ఆగస్టు 1947 నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది.
ప్రధాన ఉద్దేశ్యం: భారతదేశానికి స్వాతంత్ర్యం ఇవ్వడానికి మరియు దేశాన్ని విభజించడానికి చట్టబద్ధమైన ఫ్రేమ్‌వర్క్‌ను అందించడం.
ముఖ్య నిబంధనలు
భారత విభజన:బ్రిటిష్ ఇండియా రెండు స్వతంత్ర డొమినియన్‌లుగా విభజించబడింది:
1. భారతదేశం
2. పాకిస్తాన్
బ్రిటిష్ పాలన ముగింపు:
భారతదేశంపై బ్రిటిష్ క్రౌన్ యొక్క సార్వభౌమాధికారం పూర్తిగా రద్దు చేయబడింది.
రాజ్యాంగ సభలకు అధికారాలు:
ప్రతి డొమినియన్‌కు ఒక రాజ్యాంగ సభ ఉంటుంది.
ఈ సభలు తమ దేశాలకు నూతన రాజ్యాంగాలను రూపొందించుకోవచ్చు.
కొత్త రాజ్యాంగం అమల్లోకి వచ్చే వరకు, ఈ సభలే తాత్కాలిక పార్లమెంట్‌లుగా పనిచేస్తాయి.
స్వదేశీ సంస్థానాలు
562 స్వదేశీ సంస్థానాలపై బ్రిటిష్ ఆధిపత్యం రద్దు చేయబడింది.
వారికి భారతదేశంలో గానీ, పాకిస్తాన్‌లో గానీ చేరడానికి లేదా స్వతంత్రంగా ఉండటానికి స్వేచ్ఛ ఇవ్వబడింది.
గవర్నర్-జనరల్:
ప్రతి డొమినియన్‌కు ఒక గవర్నర్-జనరల్ ఉంటారు. వీరిని ఆయా దేశాల కేబినెట్ సలహా మేరకు బ్రిటిష్ రాజు నియమిస్తారు.
ప్రాముఖ్యత
స్వాతంత్ర్యం: వందల ఏళ్ల బ్రిటిష్ పాలనను అధికారికంగా ముగించి, భారతదేశానికి స్వాతంత్ర్యం కల్పించింది.
సార్వభౌమాధికారం: భారతదేశాన్ని ఒక సార్వభౌమ, స్వతంత్ర దేశంగా మార్చింది.
పాకిస్తాన్ ఆవిర్భావం: ఈ చట్టం ద్వారానే పాకిస్తాన్ ఒక ప్రత్యేక దేశంగా ఏర్పడింది.
రాజ్యాంగ నిర్మాణానికి మార్గం: భారత రాజ్యాంగ సభకు పూర్తి అధికారాలు కల్పించి, నూతన రాజ్యాంగ నిర్మాణానికి మార్గం సుగమం చేసింది.
ప్రభావం
ముగింపు: 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత, ఈ చట్టం రద్దయింది.
వారసత్వం: భారతదేశ విభజన, స్వాతంత్ర్యం మరియు ఆధునిక దేశంగా రూపాంతరం చెందడానికి ఈ చట్టం ఒక చారిత్రక మైలురాయి.

బ్రిటిష్ ఇండియా రాజ్యాంగ చట్టాల సమగ్ర పరిణామం (1773–1947)

చట్టం గవర్నర్-జనరల్ / వైస్రాయ్	ప్రధాన నియంత్రణ	కార్యనిర్వాహక వర్గం (భారత్‌లో)	కేంద్ర శాసనసభ	ప్రాంతీయ పాలన	భారతీయుల ప్రాతినిధ్యం	ముఖ్యమైన మార్పు / లక్షణం
రెగ్యులేటింగ్ చట్టం, 1773 వారెన్ హేస్టింగ్స్	ఈస్ట్ ఇండియా కంపెనీ (EIC) పాలన, కానీ బ్రిటిష్ ప్రభుత్వ నియంత్రణ ప్రారంభం.	బెంగాల్ గవర్నర్ -> గవర్నర్-జనరల్ ఆఫ్ బెంగాల్‌గా మార్పు. 4 సభ్యుల మండలి ఏర్పాటు.	శాసన, కార్యనిర్వాహక అధికారాలు వేరు చేయబడలేదు.	బొంబాయి, మద్రాస్ గవర్నర్లు బెంగాల్ గవర్నర్-జనరల్‌కు ఆధీనం అయ్యారు.	ప్రాతినిధ్యం లేదు.	కేంద్రీకృత పాలనకు తొలి అడుగు. 1774లో ఫోర్ట్ విలియమ్స్‌లో సుప్రీంకోర్టు ఏర్పాటు.
పిట్స్ ఇండియా చట్టం, 1784 వారెన్ హేస్టింగ్స్	ద్వంద్వ నియంత్రణ: బోర్డ్ ఆఫ్ కంట్రోల్ (రాజకీయాలు), కోర్ట్ ఆఫ్ డైరెక్టర్స్ (వాణిజ్యం).	కార్యనిర్వాహక మండలి సభ్యుల సంఖ్య 3కి తగ్గింపు. గవర్నర్-జనరల్‌కు ఎక్కువ అధికారాలు.	మండలిలోనే భాగం.	ప్రాంతీయ పాలన మరింత పటిష్టం చేయబడింది.	ప్రాతినిధ్యం లేదు.	కంపెనీ భూభాగాలను తొలిసారిగా "British Possession in India" అని పిలిచారు.
చార్టర్ చట్టం, 1833 విలియం బెంటింక్	కంపెనీ వాణిజ్య కార్యకలాపాలు పూర్తిగా రద్దు; కేవలం పరిపాలనా సంస్థగా	గవర్నర్-జనరల్ ఆఫ్ బెంగాల్ -> గవర్నర్-జనరల్ ఆఫ్ ఇండియాగా మార్పు.	గవర్నర్-జనరల్ ప్రభుత్వానికి పూర్తి శాసనాధికారాలు. లా కమిషన్	మద్రాస్, బొంబాయి గవర్నర్ల శాసనాధికారాలు రద్దు.	సివిల్ సర్వీసులలో భారతీయులను చేర్చుకునే ప్రయత్నం విఫలమైంది.	కేంద్రీకరణలో చివరి దశ. చట్టాలను క్రోడీకరించడానికి లా

Target groups 123

	మారింది.		ఏర్పాటు (లార్డ్ మెకాలే).			కమిషన్ ఏర్పాటు.
చార్టర్ చట్టం, 1853 లార్డ్ డల్హౌసీ	EIC పాలన కొనసాగింపు, కానీ కాలపరిమితి లేదు.	గవర్నర్-జనరల్ మండలి యొక్క శాసన, కార్యనిర్వాహక అధికారాలు వేరు చేయబడ్డాయి.	తొలిసారిగా ప్రత్యేక ఇండియన్ లెజిస్లేటివ్ కౌన్సిల్ ఏర్పాటు (చిన్న పార్లమెంట్‌గా పనిచేసింది).	స్థానిక ప్రాతినిధ్యం పరిచయం చేయబడింది.	తొలిసారిగా లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో స్థానిక ప్రాతినిధ్యం కల్పించారు.	భారతదేశంలో పార్లమెంటరీ వ్యవస్థకు పునాది. సివిల్ సర్వీసుల కోసం బహిరంగ పోటీ పరీక్షల విధానం.
భారత ప్రభుత్వ చట్టం, 1858 లార్డ్ కానింగ్	EIC పాలన రద్దు; అధికారం నేరుగా బ్రిటిష్ క్రౌన్‌కు బదిలీ. ద్వంద్వ నియంత్రణ (BOC, COD) రద్దు.	గవర్నర్-జనరల్ -> వైస్రాయ్‌గా మార్పు. భారత రాజ్య కార్యదర్శి (SOS) పదవి ఏర్పాటు.	-	ప్రావిన్సులన్నీ నేరుగా వైస్రాయ్ నియంత్రణలోకి వచ్చాయి.	ప్రాతినిధ్యం లేదు.	1857 తిరుగుబాటు ఫలితంగా ప్రత్యక్ష బ్రిటిష్ పాలన ప్రారంభం.
కౌన్సిల్స్ చట్టం, 1861 లార్డ్ కానింగ్	బ్రిటిష్ క్రౌన్	వైస్రాయ్‌కు ఆర్డినెన్స్ జారీ చేసే అధికారం. పోర్ట్‌ఫోలియో వ్యవస్థ గుర్తింపు.	లెజిస్లేటివ్ కౌన్సిల్ విస్తరణ.	బొంబాయి, మద్రాస్లకు శాసనాధికారాల పునరుద్ధరణ (వికేంద్రీకరణ ప్రారంభం).	తొలిసారిగా భారతీయుల నామినేషన్ (అనధికార సభ్యులుగా).	ప్రాతినిధ్య సంస్థల ప్రారంభం. బెంగాల్, పంజాబ్, NWFPలలో కొత్త

Target groups IAS

						లెజిస్లేటివ్ కౌన్సిల్స్.
కౌన్సిల్స్ చట్టం, 1892 లార్డ్ లాన్స్‌డౌన్	బ్రిటిష్ క్రౌన్	-	కేంద్ర, ప్రాంతీయ శాసన మండళ్లలో అనధికార సభ్యుల సంఖ్య పెంపు.	ప్రావిన్షియల్ కౌన్సిల్స్ విస్తరణ.	పరోక్ష ఎన్నికల పద్ధతి ప్రారంభం.	బడ్జెట్‌పై చర్చించే హక్కు మరియు ప్రశ్నలు అడిగే అధికారం.
కౌన్సిల్స్ చట్టం, 1909 (మార్లే-మింటో) లార్డ్ మింటో II	బ్రిటిష్ క్రౌన్	వైస్రాయ్ కార్యనిర్వాహక మండలిలో తొలిసారి ఒక భారతీయుడి (సత్యేంద్ర ప్రసాద్ సిన్హా) నియామకం.	కేంద్ర శాసన మండలి సభ్యుల సంఖ్య 16 నుండి 60కి పెంపు.	ప్రావిన్షియల్ కౌన్సిల్స్‌లో అనధికార సభ్యుల మెజారిటీకి అనుమతి.	ముస్లింలకు ప్రత్యేక నియోజకవర్గాలు (Separate Electorates) ఏర్పాటు.	మతతత్వ రాజకీయాలకు పునాది. బడ్జెట్‌పై అనుబంధ ప్రశ్నలు అడిగే హక్కు.
భారత ప్రభుత్వ చట్టం, 1919 (మాంటెగూ-చేమ్స్‌ఫర్డ్) లార్డ్ చేమ్స్‌ఫర్డ్	బ్రిటిష్ క్రౌన్	-	కేంద్రంలో ద్విసభ విధానం (Bicameralism).	ప్రావిన్సులలో ద్వంద్వ పాలన (Dyarchy) - రిజర్వ్‌డ్, ట్రాన్స్‌ఫర్డ్ సబ్జెక్టులు.	ప్రత్యక్ష ఎన్నికల పద్ధతి (పరిమిత ఓటు హక్కు). సిక్కులు, క్రిస్టియన్లు, ఆంగ్లో-ఇండియన్లకు ప్రత్యేక నియోజకవర్గాలు.	బాధ్యతాయుత ప్రభుత్వానికి తొలి అడుగు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటుకు ప్రతిపాదన.

Target groups 123

భారత ప్రభుత్వ చట్టం, 1935 లార్డ్ విల్లింగన్	బ్రిటిష్ క్రౌన్	కేంద్రంలో ద్వంద్వ పాలన ప్రతిపాదన. సమాఖ్య (Federal) వ్యవస్థ ప్రతిపాదన.	కేంద్రంలో ద్విసభ విధానం కొనసాగింపు.	ప్రాంతీయ స్వయంప్రతిపత్తి (Provincial Autonomy); ప్రావిన్సులలో ద్వంద్వ పాలన రద్దు. 6 ప్రావిన్సులలో ద్విసభ విధానం.	ఓటు హక్కు విస్తరణ (జనాభాలో 10%). దళితులు, మహిళలు, కార్మికులకు ప్రత్యేక నియోజకవర్గాలు.	భారత రాజ్యాంగానికి బ్లూప్రింట్. RBI, ఫెడరల్ కోర్టు ఏర్పాటు.
భారత స్వాతంత్ర్య చట్టం, 1947 లార్డ్ మౌంట్ బాటన్	బ్రిటిష్ పాలన ముగింపు; భారత్, పాకిస్తాన్లకు సార్వభౌమాధికారం.	వైస్రాయ్ పదవి రద్దు; ప్రతి దేశానికి ఒక తాత్కాలిక గవర్నర్-జనరల్.	రాజ్యాంగ సభకే పూర్తి శాసనాధికారాలు.	స్వదేశీ సంస్థానాలకు భారత్ లేదా పాకిస్తాన్లో చేరే స్వేచ్ఛ.	పూర్తి స్వయం పాలన.	భారతదేశానికి స్వాతంత్ర్యం మరియు దేశ విభజన.

లిఖిత మరియు అలిఖిత రాజ్యాంగం మధ్య తేడా

అంశం	లిఖిత రాజ్యాంగం	అలిఖిత రాజ్యాంగం
నిర్వచనం	ఒక అధికారిక లిఖిత రూపంలో క్రోడీకరించి, పత్రబద్ధం చేయబడింది.	క్రోడీకరించబడలేదు; ఆచారాలు, చట్టాలు మరియు న్యాయపరమైన తీర్పులపై ఆధారపడి ఉంటుంది.
మూలం	రాజ్యాంగ పరిషత్ లేదా ఒక సభ ద్వారా సృష్టించబడింది.	కాలక్రమేణా చారిత్రాత్మకంగా అభివృద్ధి చెందుతుంది.
నిర్మాణం	పద్ధతిగా, నిర్మాణాత్మకంగా మరియు అందుబాటులో ఉంటుంది.	అనేక మూలాల్లో విస్తరించి మరియు చెల్లాచెదురుగా ఉంటుంది.
సౌలభ్యం (Flexibility)	సవరణ నిబంధనల ఆధారంగా దృఢంగా లేదా సరళంగా ఉండవచ్చు.	మరింత సరళమైనది; ఆచరణ మరియు పూర్వ ఉదాహరణల ద్వారా మార్పులు చెందుతుంది.

Target groups 2025

అంశం	లిఖిత రాజ్యాంగం	అలిఖిత రాజ్యాంగం
ఉదాహరణ దేశాలు	భారతదేశం, USA, ఫ్రాన్స్, జపాన్	UK, న్యూజిలాండ్, ఇజ్రాయెల్ (పాక్షికంగా)
స్పష్టత మరియు నిశ్చయత	పరిపాలనకు స్పష్టమైన చట్రాన్ని అందిస్తుంది.	వ్యాఖ్యానంలో అస్పష్టతకు దారితీయవచ్చు.
న్యాయవ్యవస్థ పాత్ర	క్రోడీకరించబడిన చట్టం ఆధారంగా వ్యాఖ్యానం ఉంటుంది.	న్యాయపరమైన పూర్వ ఉదాహరణలు మరియు సంప్రదాయాలపై ఆధారపడుతుంది.

ఇతర దేశాల నుంచి భారత రాజ్యాంగం స్వీకరించిన లక్షణాలు

క్ర. సం.	దేశాలు	భారత రాజ్యాంగం స్వీకరించిన లక్షణాలు
1.	ఆస్ట్రేలియా	• ఉమ్మడి జాబితా • వాణిజ్య, వ్యాపార మరియు పరస్పర స్వేచ్ఛ • పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశం
2.	కెనడా	• బలమైన కేంద్రం ఉన్న సమాఖ్య • అవశిష్ట అధికారాలు కేంద్రానికి ఉండటం • కేంద్రం ద్వారా రాష్ట్ర గవర్నర్ల నియామకం • సుప్రీంకోర్టు సలహా అధికార పరిధి
3.	ఐర్లాండ్	• ఆదేశిక సూత్రాలు • రాజ్యసభకు సభ్యుల నామినేషన్ • రాష్ట్రపతి ఎన్నిక విధానం
4.	జపాన్	• చట్టం ద్వారా స్థాపించబడిన పద్ధతి
5.	USSR (ప్రస్తుతం, రష్యా)	• ప్రాథమిక విధులు • ప్రవేశికలో న్యాయ ఆదర్శాలు (సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ)
6.	యూకే (UK)	• పార్లమెంటరీ ప్రభుత్వం • చట్టబద్ధమైన పాలన • శాసన ప్రక్రియ • ఏక పౌరసత్వం • క్యాబినెట్ వ్యవస్థ • ప్రత్యేకాధికార రిట్లు • పార్లమెంటరీ ప్రత్యేకాధికారాలు • ద్విసభా విధానం
7.	యూఎస్ (US)	• ప్రాథమిక హక్కులు • న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యం • న్యాయ సమీక్ష • రాష్ట్రపతి అభిశంసన

Target Groups 123

క్ర. సం.	దేశాలు	భారత రాజ్యాంగం స్వీకరించిన లక్షణాలు
		• సుప్రీంకోర్టు మరియు హైకోర్టు న్యాయమూర్తుల తొలగింపు • ఉపరాష్ట్రపతి పదవి
8.	జర్మనీ (వైమర్)	• అత్యవసర పరిస్థితి సమయంలో ప్రాథమిక హక్కుల రద్దు
9.	దక్షిణ ఆఫ్రికా	• భారత రాజ్యాంగ సవరణ విధానం • రాజ్యసభ సభ్యుల ఎన్నిక
10.	ఫ్రాన్స్	• గణతంత్రం • ప్రవేశికలో స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వం ఆదర్శాలు
11	భారత ప్రభుత్వ చట్టం 1935	• సమాఖ్య పథకం • గవర్నర్ కార్యాలయం • న్యాయవ్యవస్థ • పబ్లిక్ సర్వీస్ కమిషన్లు • అత్యవసర నిబంధనలు • పరిపాలనా వివరాలు

రాజ్యాంగ పరిషత్

రాజ్యాంగ రచన ప్రక్రియను సులభతరం చేయడానికి అనేక కమిటీలను (సుమారు 22) నియమించింది. వీటిలో 8 ముఖ్యమైన కమిటీలు (Major Committees) మరియు ఇతర చిన్న కమిటీలు (Minor Committees) ఉన్నాయి. ముసాయిదా కమిటీ (Drafting Committee) అత్యంత కీలకమైనది, కాబట్టి ఆ కమిటీలోని సభ్యులందరి పేర్లను ఇక్కడ పొందుపరిచాను. ఇతర కమిటీలకు సంబంధించి, వాటి అధ్యక్షుల పేర్లు పరీక్షల దృష్ట్యా చాలా ముఖ్యమైనవి.

1. ముఖ్య కమిటీలు (Major Committees)

క్ర.సం.	కమిటీ పేరు	అధ్యక్షుడు (Chairman)
1.	ముసాయిదా కమిటీ (Drafting Committee)	డా. బి.ఆర్. అంబేద్కర్
2.	కేంద్ర అధికారాల కమిటీ (Union Powers Committee)	జవహర్‌లాల్ నెహ్రూ
3.	కేంద్ర రాజ్యాంగ కమిటీ (Union Constitution Committee)	జవహర్‌లాల్ నెహ్రూ
4.	రాష్ట్రాల రాజ్యాంగ కమిటీ (Provincial Constitution Committee)	సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్
5.	నియమ నిబంధనల కమిటీ (Rules of Procedure Committee)	డా. రాజేంద్ర ప్రసాద్
6.	సారథ్య కమిటీ (Steering Committee)	డా. రాజేంద్ర ప్రసాద్
7.	రాష్ట్రాలతో సంప్రదింపుల కమిటీ (States Committee)	జవహర్‌లాల్ నెహ్రూ
8.	ప్రాథమిక హక్కులు, మైనారిటీలు, గిరిజన ప్రాంతాలపై సలహా కమిటీ	సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్

Target Groups 123

భారత రాజ్యాంగ పరిషత్ - ముఖ్యాంశాలు

- ఏర్పాటు మరియు ప్రతిపాదనలు
  - గోపాల కృష్ణ గోఖలే 1914లో మొదటగా రాజ్యాంగం అవసరం అని అభిప్రాయపడ్డారు.
  - 1934లో కమ్యూనిస్ట్ నాయకుడైన ఎం. ఎన్. రాయ్ రాజ్యాంగ పరిషత్ ఆవశ్యకత తెలిపారు.
  - 1935లో భారత జాతీయ కాంగ్రెస్ కూడా దీన్ని డిమాండ్ చేసింది.
  - మొదటి ప్రతిపాదన (1942): క్రిప్స్ మిషన్
  - ఏర్పాటు ఆధారం (1946): క్యాబినెట్ మిషన్ ప్లాన్
  - పరిషత్ ప్రారంభం: 1946 నుండి స్వాతంత్ర్యం వరకు పనిచేసింది.
- సభ్యుల నిర్మాణం మరియు ప్రాతినిధ్యం
  - మొత్తం సభ్యుల సంఖ్య: 389
    - రాష్ట్రాల నుండి ఎన్నికైన వారు: 292
    - స్వదేశీ సంస్థానాల నుండి: 93
    - చీఫ్ కమిషనర్ ప్రాంతాల నుండి: 4
  - దేశ విభజన తర్వాత సభ్యులు: 299
    - ఎన్నికైన సభ్యులు: 229
    - నామినేటెడ్ సభ్యులు: 70
  - ప్రాతినిధ్య విధానం:
    - జనాభా ప్రాతిపదికన (ప్రతి పది లక్షల జనాభాకు ఒకరు)
    - వర్గాల వారీగా (సాధారణ, ముస్లింలు, సిక్కులు)
- ముఖ్య సంఘటనల కాలక్రమం
  - మొదటి సమావేశం (డిసెంబర్ 9, 1946):
    - తాత్కాలిక అధ్యక్షుడు: డాక్టర్ సచ్చిదానంద సిన్హా
    - హాజరైన సభ్యులు: 211
  - శాశ్వత అధ్యక్షుడు (డిసెంబర్ 11, 1946): డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
  - లక్ష్యాల తీర్మానం (డిసెంబర్ 13, 1946): జవహర్‌లాల్ నెహ్రూ ప్రవేశపెట్టారు.
  - తీర్మానం ఆమోదం (జనవరి 22, 1947): పరిషత్ ఆమోదించింది.
  - ముసాయిదా కమిటీ ఏర్పాటు (ఆగష్టు 29, 1947): అధ్యక్షుడు : BR అంబేద్కర్
  - రాజ్యాంగం ఆమోదం (నవంబర్ 26, 1949): 284 మెంబెర్స్, ఆ రోజు సమావేశానికి హాజరై సంతకాలు చేశారు మరియు 284 వ మెంబర్ ఫెరోజ్ గాంధీ
  - చివరి సమావేశం (జనవరి 24, 1950): జాతీయ గీతం, జాతీయ గేయం ఆమోదం.
  - రాజ్యాంగం అమలు (జనవరి 26, 1950): బాబు రాజేంద్ర ప్రసాద్ మొదటి రాష్ట్రపతి తో భారతదేశం గణతంత్ర రాజ్యంగా మారింది.
- పనితీరు మరియు గణాంకాలు
  - పట్టిన సమయం: 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు
  - మొత్తం సమావేశాలు (Sessions): 11, పనిచేసిన రోజులు: 165
  - ముసాయిదా పరిశీలనకు పట్టిన సమయం: 114 రోజులు
  - మొత్తం ఖర్చు: ₹64 లక్షలు, సంప్రదించిన దేశాల రాజ్యాంగాలు: 60
- రాజ్యాంగ స్వరూపం (తుది రూపు)
  - రాజ్యాంగం మొదట్లో & ప్రస్తుతం:
    - ప్రకరణలు (Articles): 395, ప్రస్తుతం 465
    - భాగాలు (Parts): 22, ప్రస్తుతం 25
    - షెడ్యూళ్ళు (Schedules): 8, ప్రస్తుతం 12


భారత రాజ్యాంగం యొక్క ముఖ్య లక్షణాలు
సార్వత్రిక వయోజన ఫ్రాంచైజ్ (Universal Adult Franchise)
అర్హత: 18 ఏళ్లు నిండిన పౌరులందరికీ (కులం, మతం, లింగం, అక్షరాస్యతతో సంబంధం లేకుండా) ఓటు హక్కు.
వయస్సు తగ్గింపు: 21 నుండి 18 కి (61వ సవరణ చట్టం, 1988).
ఏక పౌరసత్వం
విధానం: అమెరికా (ద్వంద్వ) వలె కాకుండా, భారతదేశం అంతటికీ ఒకే పౌరసత్వం.
ఫలితం: దేశవ్యాప్తంగా ఒకే రాజకీయ & పౌర హక్కులు.
స్వతంత్ర సంస్థలు
పాత్ర: ప్రభుత్వ అంగాలతో (శాసన, కార్యనిర్వాహక, న్యాయ) పాటు ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలు.
ఉదాహరణలు:
ఎన్నికల సంఘం (ECI)
కాగ్ (CAG)
UPSC & SPSC లు.
హామీ: రాజ్యాంగం ద్వారా స్వాతంత్ర్యం & పదవీకాల భద్రత.
అత్యవసర నిబంధనలు
లక్ష్యం: దేశ సార్వభౌమాధికారం, భద్రత, ఐక్యతను కాపాడటం.
రకాలు:
జాతీయ అత్యవసర పరిస్థితి (ఆర్టికల్ 352).
రాష్ట్రపతి పాలన (రాష్ట్రాలలో) (ఆర్టికల్ 356).
ఆర్థిక అత్యవసర పరిస్థితి (ఆర్టికల్ 360).
ప్రభావం: సమాఖ్య నిర్మాణం -> ఏకకేంద్రంగా మారుతుంది.
మూడంచెల ప్రభుత్వం
అసలు: ద్వంద్వ (కేంద్ర, రాష్ట్ర).
మూడవ అంచె (చేర్పు): 73వ & 74వ సవరణలు (1992) ద్వారా.
73వ సవరణ (Part IX): పంచాయతీలు (గ్రామీణ స్థానిక ప్రభుత్వాలు).
74వ సవరణ (Part IX-A): మునిసిపాలిటీలు (పట్టణ స్థానిక ప్రభుత్వాలు).
సహకార సంఘాలు
చేర్పు: 97వ రాజ్యాంగ సవరణ చట్టం (2011).
ప్రాముఖ్యత:
ప్రాథమిక హక్కుగా (ఆర్టికల్ 19).
ఆదేశిక సూత్రంగా (ఆర్టికల్ 43-B).
కొత్త పార్ట్ IX-B గా జోడింపు.

భారత రాజ్యాంగ ప్రవేశిక (Preamble)

పార్ట్ 1

- పరిచయం
  - నిర్వచనం: — రాజ్యాంగానికి తాత్విక భూమిక
  - రాజ్యాంగ సారాంశం, ఆదర్శాలు, లక్ష్యాలు, మౌలిక సూత్రాల ప్రకటన
  - ఆధారం (మూలం):
    - కర్త: పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ
    - పత్రం: "ఆశయాల తీర్మానం" (Objectives Resolution)
    - రాజ్యాంగ పరిషత్ లో : 1946 డిసెంబర్ 13
    - ఆమోదం: 1947 జనవరి 22
- I. అధికారానికి మూలం (Source of Authority)
  - పదబంధం: "భారతదేశ ప్రజలమైన మేము" (We, the People of India)
  - అర్థం:
    - అంతిమ అధికారం ప్రజలదే
    - "ప్రజా సార్వభౌమత్వం" (Popular Sovereignty)
    - రాజ్యాంగాన్ని భారతీయులే రూపొందించుకుని, ఆమోదించుకున్నారు (బాహ్య శక్తి ఇవ్వలేదు)
- II. భారత రాజ్య స్వభావం (Nature of Indian State)
  - 1. సార్వభౌమ (Sovereign):
    - అంతర్గత & విదేశీ వ్యవహారాల్లో పూర్తి స్వేచ్ఛ.
    - ఏ విదేశీ శక్తికీ లోబడి ఉండదు.
  - 2. సామ్యవాద (Socialist):
    - చేర్పు: 42వ సవరణ (1976)
    - రకం: "ప్రజాస్వామ్య సామ్యవాదం" (Democratic Socialism) (కమ్యూనిస్టిక్ కాదు)
    - లక్ష్యం: పేదరికం, అసమానతల తగ్గింపు
    - నమూనా: 'మిశ్రమ ఆర్థిక వ్యవస్థ'
  - 3. లౌకిక (Secular):
    - చేర్పు: 42వ సవరణ (1976)
    - రకం: 'భారతీయ' (పాజిటివ్) లౌకికవాదం (పాశ్చాత్య 'నెగటివ్' కాదు)
    - అర్థం: రాజ్యానికి అధికారిక మతం లేదు
    - సూత్రం: "సర్వ ధర్మ సమభావ" (అన్ని మతాలను సమానంగా గౌరవించడం)
    - ఆధారం: ప్రకరణ 25 నుండి 28
  - 4. ప్రజాస్వామ్య (Democratic):
    - అధికారం: ప్రజల చేతుల్లో ఉంటుంది
    - ప్రాతినిధ్య (పరోక్ష) ప్రజాస్వామ్యం indirect democracy
    - సాధనం: సార్వజనీన వయోజన ఓటు హక్కు (Universal Adult Franchise)
    - స్తంభాలు: స్వతంత్ర ఎన్నికలు, చట్టబద్ధ పాలన, స్వతంత్ర న్యాయవ్యవస్థ
    - Direct Democracy: ప్రజలు తామే నేరుగా నిర్ణయాలు తీసుకునే విధానం.
      Indirect Democracy: ప్రజలు తమ ప్రతినిధుల ద్వారా పాలన జరిపించే విధానం.
  - 5. గణతంత్ర (Republic):
    - అర్థం: దేశాధినేత (రాష్ట్రపతి) ఎన్నిక కాబడతారు
    - తేడా: రాచరికం లాగా వంశపారంపర్యం కాదు
    - వివరణ: రాష్ట్రపతి పరోక్షంగా 5 ఏళ్లకు ఎన్నిక

ఆర్టికల్ 15 (వివక్ష నిషేధం)

- ప్రధాన ఉద్దేశం: మతం, జాతి, కులం, లింగం, పుట్టిన ప్రదేశం ఆధారంగా వివక్షను నిషేధించడం.
- 15(1) : ప్రభుత్వం ఏ పౌరుడి పట్ల మతం, జాతి, కులం, లింగం, పుట్టిన ప్రదేశం ఆధారంగా వివక్షను నిషేధించడం.
- 15(2): దుకాణాలు, రెస్టారెంట్లు, హోటళ్లు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో వివక్ష చూపరాదు.ఈ నిబంధన ప్రభుత్వాని కి మాత్రమే కాకుండా వ్యక్తులకు కూడా వర్తిస్తుంది
- 15(3): మహిళలు, పిల్లల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయడానికి అనుమతిస్తుంది.
- 15(4): వెనుకబడిన వర్గాలకు ప్రత్యేక ఏర్పాట్లు.
- 15(5): విద్యా సంస్థల్లో రిజర్వేషన్లు (మైనారిటీలు మినహా).
- 15(6): EWS రిజర్వేషన్లు.
- 1వ సవరణ (1951):
  - క్లాజ్: ఆర్టికల్ 15(4) చేర్చబడింది.
  - ఉద్దేశం: వెనుకబడిన తరగతుల (Backward Classes) కోసం ప్రత్యేక చర్యలు, రిజర్వేషన్లు కల్పించడానికి ప్రభుత్వానికి అధికారం.
  - మద్రాస్ రాష్ట్రం VS చంపకం దొరైరాజన్ (1951): విద్యా సంస్థల్లో కుల ఆధారిత రిజర్వేషన్లు ఆర్టికల్ 15(1) కింద చెల్లవు, దీని ఫలితంగా మొదటి రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్ 15(4) ప్రవేశపెట్టబడింది.
- 93వ సవరణ (2005):
  - క్లాజ్: ఆర్టికల్ 15(5) చేర్చబడింది.
  - ఉద్దేశం: ప్రైవేట్ విద్యా సంస్థల్లో (మైనారిటీ సంస్థలు మినహా) కూడా SC, ST, OBCలకు రిజర్వేషన్లు కల్పించడానికి ప్రభుత్వానికి అధికారం.
  - అశోక కుమార్ ఠాకూర్ VS UOI (2008): ఆర్టికల్ 15(5) ప్రకారం ప్రైవేట్ విద్యా సంస్థలలో OBC రిజర్వేషన్లను ధృవీకరించారు.
- 103వ సవరణ (2019):
  - క్లాజ్: ఆర్టికల్ 15(6) చేర్చబడింది.
  - ఉద్దేశం: ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (EWS) కోసం విద్యాసంస్థల్లో 10% రిజర్వేషన్ కల్పించడానికి.
  - ప్రత్యేకత: కులం, మతం కాకుండా ఆర్థిక ప్రమాణాల ఆధారంగా రిజర్వేషన్లు ప్రవేశపెట్టడం ఇదే మొదటిసారి.
  - జన్హిత్ అభియాన్ VS UOI (2022): EWS రిజర్వేషన్లను అనుమతించే 103వ రాజ్యాంగ సవరణను సమర్థించింది, ఇది రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణాన్ని ఉల్లంఘించదని పేర్కొంది.


ఆర్టికల్ 16 - సమాన ఉద్యోగ అవకాశాలు
ఆర్టికల్ 16 (1)
ప్రభుత్వ ఉపాధి లేదా రాష్ట్ర నియామకాలలో పౌరులందరికి సమాన అవకాశాన్ని నిర్ధారిస్తుంది.
ఆర్టికల్ 16 (2):
ఉద్దేశం: ప్రభుత్వ ఉద్యోగాల్లో పౌరులందరికీ సమాన అవకాశాలు కల్పించాలి.
వివక్ష నిషేధం: మతం, జాతి, కులం, లింగం, పుట్టిన ప్రదేశం, వంశం లేదా నివాసం ఆధారంగా వివక్ష చూపరాదు.
ప్రాముఖ్యత: సామాజిక సమానత్వాన్ని ఉద్యోగాల రంగంలో అమలు చేస్తుంది.
ఆర్టికల్ 16 (3):
అనుమతి: కొన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు స్థానికులకు ప్రాధాన్యత ఇచ్చే చట్టం చేయడానికి పార్లమెంటుకు అధికారం.
ఉదాహరణ: ఆంధ్రప్రదేశ్ లో స్థానికులకే కొన్ని గ్రూప్-4, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఇవ్వడం.
ఇది "అస్థానికుల వల్ల స్థానికుల ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతున్నాయనే ఆందోళన"కి పరిష్కారం.
ఆర్టికల్ 16 (4):
అనుమతి: ప్రభుత్వ ఉద్యోగాల్లో తగిన ప్రాతినిధ్యం లేని వెనుకబడిన తరగతులకు (Backward Classes) రిజర్వేషన్లు కల్పించే అధికారం ప్రభుత్వానికి ఉంది.
ప్రాముఖ్యత: SC, ST, OBC రిజర్వేషన్లకు రాజ్యాంగ ఆధారం.
ఆర్టికల్ 16 (4A) & (4B):
(4A) - సవరణ: 77వ రాజ్యాంగ సవరణ, 1995.
అనుమతి: SC, STలకు పదోన్నతుల్లో (promotions) కూడా రిజర్వేషన్లు ఇవ్వవచ్చు.
(4B) - సవరణ: 81వ రాజ్యాంగ సవరణ, 2000.
అనుమతి: భర్తీ చేయని రిజర్వ్‌డ్ పోస్టులను తర్వాతి సంవత్సరానికి బదిలీ చేయవచ్చు.
ఆర్టికల్ 16 (5):
మినహాయింపు: ఒక ప్రత్యేక మతానికి చెందిన వారికే ఒక పదవిని కేటాయించాలనే నిబంధనలు చట్టబద్ధమే.
ఉదాహరణ: దేవాలయాల్లో అర్చకుల నియామకం.

ఆర్టికల్ 16 - సమాన ఉద్యోగ అవకాశాలు

- ఆర్టికల్ 16 (6):
  - సవరణ: 103వ రాజ్యాంగ సవరణ, 2019.
  - అనుమతి: ఆర్థికంగా బలహీన వర్గాల (EWS) వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో 10% రిజర్వేషన్లు.
- ఇంద్ర సాహ్నీ vs. UOI (1992):
  - మండల్ కేసు: 27% OBC రిజర్వేషన్లను సమర్థించింది; సంపన్న OBCలను రిజర్వేషన్ ప్రయోజనాల నుండి మినహాయించడానికి 'క్రీమీ లేయర్' భావనను ప్రవేశపెట్టింది.
  - పదోన్నతుల్లో రిజర్వేషన్: నిరాకరించబడింది (తర్వాత సవరణ ద్వారా మార్పు).
  - పరిమితి: మొత్తం రిజర్వేషన్లు 50% మించకూడదు.
- M. నాగరాజ్ vs. UOI(2006):
  - షరతులు: పదోన్నతుల్లో రిజర్వేషన్లు ఇవ్వడానికి, వెనుకబాటుతనం, తగిన ప్రాతినిధ్యం లేకపోవడం మరియు పరిపాలనా సామర్థ్యంపై ప్రభావం ఉండకూడదు అనే అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి.
- జనైల్ సింగ్ vs. లచ్మి నారాయణ్ గుప్తా (2018):
  - M. Nagaraj తీర్పులోని "క్యారెక్టరిస్టిక్ డేటా అవసరం" అనే అంశాన్ని కొంతవరకు సడలించారు. SCs & STs కోసం రిజర్వేషన్ పునరుద్ఘాటించారు.
- జనహిత్ అభియాన్ vs. UOI (2022):
  - ఆమోదం: 103వ సవరణ ద్వారా ప్రవేశపెట్టిన EWS రిజర్వేషన్లు చట్టబద్ధమైనవిగా సుప్రీం కోర్ట్ సమర్థించింది.


ఆర్టికల్ 21 (జీవించే హక్కు మరియు వ్యక్తిగత స్వేచ్ఛ) & 21 A నిర్బంధ విద్య హక్కు
ప్రధాన సూత్రం :
"చట్టం ద్వారా స్థాపించబడిన ప్రక్రియ" (Procedure established by law) ప్రకారం తప్ప ఏ వ్యక్తి జీవించే హక్కును లేదా వ్యక్తిగత స్వేచ్ఛను హరించకూడదు.
వ్యాఖ్యానం / పరిణామం
A.K. గోపాలన్ కేసు (1978కి ముందు):
పరిమిత అర్థం
చట్టం ప్రకారం ఒక ప్రక్రియ ఉంటే సరిపోతుందని భావించారు.
మేనకా గాంధీ కేసు (1978):
విస్తృత అర్థం - ఇది ఆర్టికల్ 21కి కొత్త ప్రాణం పోసింది.
ప్రక్రియ కేవలం ఉండటమే కాదు, అది "సహేతుకమైన, నిష్పాక్షికమైన మరియు న్యాయమైనదిగా" (Just, Fair and Reasonable) ఉండాలి.
"జీవన హక్కు" అంటే కేవలం జీవించడం కాదు, "గౌరవప్రదంగా జీవించడం" (Right to live with dignity).
ఆర్టికల్ 21 నుండి ఉద్భవించిన హక్కులు (Implied Rights):
గోప్యతా హక్కు (Right to Privacy):
కేసు: కె.ఎస్. పుట్టస్వామి vs యూనియన్ ఆఫ్ ఇండియా (2017).
తీర్పు: గోప్యత అనేది ఆర్టికల్ 21 కింద ప్రాథమిక హక్కు అని 9 మంది న్యాయమూర్తుల బెంచ్ ఏకగ్రీవంగా తీర్పు చెప్పింది.
విద్యా హక్కు (Right to Education):
చేర్పు: ఆర్టికల్ 21A (86వ రాజ్యాంగ సవరణ, 2002 ద్వారా).
నిబంధన: 6 నుండి 14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఉచిత మరియు నిర్బంధ విద్య.
ఇతర అంతర్భాగ హక్కులు:
స్వచ్ఛమైన గాలి & నీటి హక్కు
ఆరోగ్య హక్కు
సమాచార హక్కు
న్యాయ సహాయం హక్కు
వేగవంతమైన విచారణ హక్కు
విదేశాలకు వెళ్లే హక్కు
నిద్రించే హక్కు
గౌరవప్రదమైన మరణం హక్కు


ఆర్టికల్ 25-28
మత స్వేచ్ఛ హక్కులు
ఆర్టికల్ 25: మత స్వేచ్ఛ - అనుసరణ, ఆచరణ, ప్రచారం
క్లాజ్ (1):
వివరణ: ప్రతి వ్యక్తికి మనస్సాక్షి స్వేచ్ఛ, మతాన్ని అనుసరించుట, ఆచరించుట, ప్రచారం చేయుటకు హక్కు ఉంది.
పరిమితులు: ఇది ప్రజా భద్రత, నైతికత, ఆరోగ్యం మరియు ఇతర ప్రాథమిక హక్కులకు లోబడి ఉంటుంది.
క్లాజ్ (2):
వివరణ: సామాజిక సంక్షేమం మరియు సంస్కరణల కోసం మతపరమైన ఆచారాలపై ప్రభుత్వం నియంత్రణ విధించవచ్చు.
క్లాజ్ (3):
నిషేధం: జంతు బలి, మానవ బలి వంటి హానికరమైన ఆచారాలను ప్రభుత్వం నిషేధించవచ్చు.
ప్రధాన కేసుల తీర్పులు:
రెవ. స్టైనిస్లాస్ vs మధ్యప్రదేశ్ రాష్ట్రం (1977): బలవంతపు మత మార్పిడులు మత ప్రచారం కిందకు రావు.
బిజో ఎమాన్యుయెల్ vs కేరళ రాష్ట్రం (1986): మత విశ్వాసాల కారణంగా జాతీయ గీతం పాడకపోవడం మత స్వేచ్ఛ కిందకు వస్తుంది.
ఆర్టికల్ 26: మత వ్యవహారాల నిర్వహణ స్వేచ్ఛ
క్లాజ్ (a): మత సంస్థలను స్థాపించే మరియు నిర్వహించుకునే హక్కు.
క్లాజ్ (b): సొంత మత వ్యవహారాలను స్వయంగా చూసుకునే హక్కు.
క్లాజ్ (c): మతపరమైన ప్రయోజనాల కోసం స్థిరాస్తులను మరియు చరాస్తులను కలిగి ఉండే హక్కు.
క్లాజ్ (d): చట్టం ప్రకారం ఆస్తులను నిర్వహించుకునే హక్కు.
ప్రధాన కేసుల తీర్పులు:
షిరూర్ మఠ్ కేసు (1954): మత సంస్థలు తమ వ్యవహారాలను నిర్వహించుకోవచ్చు, అయితే ప్రజా శ్రేయస్సు కోసం ప్రభుత్వం కొన్ని నియంత్రణలు విధించవచ్చు.
శ్రీ ఆది విశేశ్వర ఆఫ్ కాశీ విశ్వనాథ దేవాలయం vs యూపీ రాష్ట్రం (1997): దేవాలయాల పరిపాలనలో రాష్ట్రం జోక్యం చేసుకోవచ్చు, కానీ మతపరమైన ఆచారాలను మార్చలేదు.


ప్రాథమిక హక్కులు
ఆర్టికల్ 31, 32
3. Article 31: ఆస్తి హక్కు (రద్దు చేయబడింది)
మార్పులు:
44వ రాజ్యాంగ సవరణ (1978): ఈ అధికరణను తొలగించారు.
మార్పు: ఆస్తి హక్కును మూల హక్కుల నుండి తీసివేసి, Article 300A కింద చట్టబద్ధమైన హక్కుగా మార్చారు.
క్లాజులు (తొలగించక ముందు):
క్లాజ్ 1: చట్టం లేకుండా ఆస్తిని తొలగించరాదు.
క్లాజ్ 2: ప్రజా ప్రయోజనం కోసం ఆస్తిని స్వాధీనం చేసుకోవచ్చు, కానీ పరిహారం ఇవ్వాలి.
ప్రధాన కేసులు:
Kesavananda Bharati v. State of Kerala (1973): పార్లమెంట్ ఆస్తి హక్కును పరిమితం చేయగలదు, కానీ రాజ్యాంగం "ప్రాథమిక స్వరూపం" (Basic Structure) మార్చలేదు.
4. Article 32: ప్రాథమిక హక్కుల అమలుకు పరిష్కారాలు
క్లాజులు:
క్లాజ్ 1: ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగితే నేరుగా సుప్రీంకోర్టుకు వెళ్ళే హక్కు.
క్లాజ్ 2: సుప్రీంకోర్టుకు రిట్‌లు (Writs) జారీ చేసే అధికారం ఉంది: రిట్స్ మైండ్ మ్యాప్ చదవండి.
క్లాజ్ 3: పార్లమెంట్ ఇతర కోర్టులకు కూడా ఈ అధికారాన్ని ఇవ్వవచ్చు.
క్లాజ్ 4: ఈ హక్కును సస్పెండ్ చేయలేరు (ఎమర్జెన్సీలో తప్ప).
ప్రధాన కేసులు:
L. Chandra Kumar v. Union of India (1997): Article 32 ను మూల హక్కుల "గుండె"గా అభివర్ణించారు.
A.K. Gopalan v. State of Madras (1950): Article 32 ద్వారా నేరుగా సుప్రీంకోర్టుకు వెళ్ళవచ్చు.


ఆర్టికల్ 35: పార్లమెంట్ కు ప్రత్యేక అధికారం
ప్రాథమిక హక్కులపై పరిమితులు
క్లాజ్ (a): పార్లమెంట్ మాత్రమే చట్టాలు చేయగలదు
ఆర్టికల్ 16(3): ప్రభుత్వ ఉద్యోగాల్లో నివాస అర్హతలు (residence requirements).
ఆర్టికల్ 32: రాజ్యాంగ పరిహారాలకు (Constitutional Remedies) సంబంధించిన అధికారాలు.
ఆర్టికల్ 33: సాయుధ బలగాల ప్రాథమిక హక్కుల పరిమితి.
ఆర్టికల్ 34: మార్షల్ లా పరిధిలో ప్రాథమిక హక్కుల పరిమితి.
క్లాజ్ (b):
రాజ్యాంగం అమల్లోకి రాకముందు పార్లమెంట్ చేసిన చట్టాలు కొనసాగుతాయి, కానీ రాష్ట్ర శాసనసభలు వాటిని మార్చలేవు.
ముఖ్య సవరణలు:
42వ సవరణ (1976): పార్లమెంట్ అధికారాలు మరియు ప్రాథమిక హక్కులపై నిబంధనలను బలోపేతం చేసింది.
44వ సవరణ (1978): అత్యవసర నిబంధనల సవరణల ద్వారా పరోక్ష సంబంధం ఉంది.
కేసులు:
స్టేట్ ఆఫ్ జమ్మూ & కాశ్మీర్ vs త్రిలోకీ నాథ్ ఖోసా (1974): ఆర్టికల్ 16(3) కింద నివాస అర్హతలను నిర్ణయించే అధికారం పార్లమెంట్ కు మాత్రమే ఉందని తీర్పు ఇచ్చింది.
కుల్దీప్ నాయర్ vs UOI 2006): పార్లమెంట్ కు ఉన్న ఈ ప్రత్యేక శాసన అధికారంలో రాష్ట్రాలు జోక్యం చేసుకోలేవని కోర్టు పేర్కొంది.


ఆదేశిక సూత్రాలు (DPSP)
ఆర్టికల్ 38: ప్రజా సంక్షేమం కోసం సామాజిక వ్యవస్థను నెలకొల్పడం
క్లాజ్ (1):
ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి, సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ న్యాయంపై ఆధారపడిన సామాజిక వ్యవస్థను నెలకొల్పాలి.
క్లాజ్ (2):
44వ సవరణ, 1978 ద్వారా చేర్చబడింది.
వ్యక్తులు, సమూహాలు, ప్రాంతాలు, మరియు వృత్తుల మధ్య అసమానతలను తగ్గించడానికి ప్రభుత్వం ప్రయత్నించాలి.
ముఖ్య కేసులు:
కేశవానంద భారతి vs కేరళ రాష్ట్రం (1973): ఆర్టికల్ 38 అనేది సంక్షేమ రాజ్యం (Welfare State) యొక్క ప్రధాన భావన అని పేర్కొంది.
ఇందిరా నెహ్రూ గాంధీ vs రాజ్ నారాయణ్ (1975): సామాజిక మరియు ఆర్థిక న్యాయం ప్రజాస్వామ్యంలో అంతర్భాగమని తీర్పు ఇచ్చింది.
సంజీవ్ కోక్ మాన్యుఫ్యాక్చరింగ్ కో. vs భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ (1983): అసమానతలను తొలగించడానికి ఆర్టికల్ 38 కింద పార్లమెంట్ చట్టాలు చేయడం సమర్థనీయమని పేర్కొంది.


ఆదేశిక సూత్రాలు (DPSP)
ఆర్టికల్ 44-45
ఆర్టికల్ 44: ఉమ్మడి పౌర స్మృతి (Uniform Civil Code)
ఉద్దేశ్యం: వివాహం, విడాకులు, వారసత్వం వంటి వ్యక్తిగత చట్టాలు దేశమంతటా అందరికీ ఒకే విధంగా ఉండేలా ప్రభుత్వం కృషి చేయాలి.
స్వభావం: ఇది ఒక ఆదేశిక సూత్రం (DPSP), కాబట్టి న్యాయబద్ధంగా అమలు చేయలేము.
ముఖ్య కేసులు:
షా బానో కేసు (1985): భరణం హక్కు అన్ని మతాల మహిళలకు వర్తిస్తుందని కోర్టు తీర్పు ఇచ్చింది. ప్రభుత్వం UCC అమలుపై దృష్టి పెట్టాలని సూచించింది.
సర్లా ముద్గల్ కేసు (1995): ఒక హిందూ వ్యక్తి ఇస్లాం మతంలోకి మారి రెండవ వివాహం చేసుకుంటే అది బిగమీ (bigamy) కింద శిక్షార్హం అని పేర్కొంది. UCC అవసరాన్ని నొక్కి చెప్పింది.
జోస్ పౌలో కౌటిన్హో కేసు (2019): గోవాలో ఇప్పటికే UCC అమల్లో ఉందని, దేశమంతటా ఒకే విధానం ఉండాల్సిన అవసరం ఉందని కోర్టు సూచించింది.
ఆర్టికల్ 45: బాల్యదశ సంరక్షణ, విద్య
ప్రస్తుత క్లాజ్: 6 సంవత్సరాల లోపు పిల్లలకు ప్రభుత్వం బాల్యదశ సంరక్షణ మరియు విద్యను అందించడానికి కృషి చేయాలి.
ముఖ్య సవరణ:
86వ సవరణ, 2002: అసలు ఆర్టికల్ 45 (14 ఏళ్ల లోపు ఉచిత విద్య)ను సవరించారు.
6-14 ఏళ్ల పిల్లలకు విద్యా హక్కును ప్రాథమిక హక్కు (ఆర్టికల్ 21A)గా మార్చారు, అందుకే 45వ ఆర్టికల్ 6 ఏళ్ల లోపు పిల్లలకు పరిమితం చేయబడింది.


ఆదేశిక సూత్రాలు (DPSP) - ఆర్టికల్ 48-51
ఆర్టికల్ 48: వ్యవసాయం, పశుపోషణ
వివరణ:
వ్యవసాయం మరియు పశుపోషణను ఆధునిక, శాస్త్రీయ పద్ధతుల్లో అభివృద్ధి చేయడానికి రాష్ట్రం కృషి చేయాలి.
పశువుల జాతులను సంరక్షించాలి మరియు మెరుగుపరచాలి.
ముఖ్యంగా, ఆవులు, దూడలు, పాలిచ్చే మరియు బరువు మోసే పశువుల వధను నిషేధించాలి.
ముఖ్య కేసులు:
మహ్మద్ హనీఫ్ ఖురేషి vs బీహార్ రాష్ట్రం (1958): ఆర్టికల్ 48 ప్రకారం గోవధను నిషేధించవచ్చు, కానీ పాలు ఇవ్వని, వృద్ధ పశువులపై పూర్తిగా నిషేధం విధించడం జీవనోపాధిని ప్రభావితం చేస్తుందని కోర్టు కొంత సడలింపు ఇచ్చింది.
ఆర్టికల్ 49: జాతీయ ప్రాధాన్యత కలిగిన కట్టడాల పరిరక్షణ
వివరణ:
పార్లమెంట్ చట్టం ద్వారా 'జాతీయ ప్రాధాన్యత' కలిగినవిగా ప్రకటించిన స్మారక చిహ్నాలు, ప్రదేశాలు, మరియు వస్తువులను రాష్ట్రం రక్షించాలి.
వాటిని నాశనం చేయడం, వక్రీకరించడం, తొలగించడం లేదా ఎగుమతి చేయడం నుండి నిరోధించాలి.
ముఖ్య కేసు:
అమర్‌నాథ్ మందిర్ కేసు (1997, J&K హైకోర్టు): సాంస్కృతిక మరియు చారిత్రక ప్రాముఖ్యత ఉన్న ప్రదేశాలను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేసింది.
ఆర్టికల్ 50: కార్యనిర్వాహక వ్యవస్థ నుండి న్యాయవ్యవస్థను వేరు చేయడం
వివరణ:
న్యాయ వ్యవస్థ కార్యనిర్వాహక వ్యవస్థ (Executive) నుండి స్వతంత్రంగా పనిచేసేలా రాష్ట్రం చర్యలు తీసుకోవాలి.
దీని ప్రధాన లక్ష్యం న్యాయవ్యవస్థకు స్వాతంత్ర్యాన్ని (Judicial Independence) కల్పించడం.
ముఖ్య కేసులు:
బీహార్ vs బాల్ ముకుంద్ షా (2000): ఆర్టికల్ 50 ప్రకారం న్యాయవ్యవస్థ స్వతంత్రంగా ఉండటం రాష్ట్రపు రాజ్యాంగ బాధ్యత.
కేశవానంద భారతి vs కేరళ రాష్ట్రం (1973): న్యాయవ్యవస్థ స్వతంత్రత రాజ్యాంగం యొక్క మూల నిర్మాణం (Basic Structure)లో భాగమని పేర్కొంది.
ఆర్టికల్ 51: అంతర్జాతీయ శాంతి మరియు భద్రత
వివరణ:
(a) అంతర్జాతీయ శాంతి మరియు భద్రతను ప్రోత్సహించాలి.
(b) ఇతర దేశాలతో గౌరవప్రదమైన సంబంధాలు కొనసాగించాలి.
(c) అంతర్జాతీయ చట్టాలు మరియు ఒప్పందాలను గౌరవించాలి.
(d) వివాదాలను యుద్ధం కాకుండా మధ్యవర్తిత్వం (arbitration) ద్వారా పరిష్కరించుకోవడానికి ప్రోత్సహించాలి.
ముఖ్య కేసులు:
మగన్‌భాయ్ ఈశ్వర్‌భాయ్ పటేల్ vs యూనియన్ ఆఫ్ ఇండియా (1969): అంతర్జాతీయ ఒప్పందాలు నేరుగా భారత చట్టంగా మారవు; పార్లమెంట్ వాటిని దేశీయ చట్టంగా మార్చాలని తీర్పు ఇచ్చింది.
కేశవానంద భారతి కేసు (1973): అంతర్జాతీయ న్యాయం పట్ల గౌరవం రాజ్యాంగం యొక్క మార్గదర్శక సూత్రాలలో ఒకటి అని పేర్కొంది.

ప్రాథమిక విధులు (Fundamental Duties) - ఆర్టికల్ 51A

ప్రాథమిక విధులు (Fundamental Duties)

- ఆర్టికల్ 51A

(a) రాజ్యాంగం, జాతీయ చిహ్నాలను గౌరవించడం: రాజ్యాంగం, జాతీయ జెండా మరియు జాతీయ గీతాన్ని గౌరవించడం.

(b) స్వాతంత్ర్య ఆదర్శాలను స్మరించుకోవడం: స్వాతంత్ర్య పోరాటానికి స్ఫూర్తినిచ్చిన ఆదర్శాలను పాటించడం.

(c) సార్వభౌమాధికారం, ఐక్యత, సమగ్రతను కాపాడటం: దేశ సార్వభౌమాధికారాన్ని, ఐక్యతను, సమగ్రతను పరిరక్షించడం.

(d) దేశ రక్షణకు కృషి: దేశాన్ని రక్షించడం మరియు దేశ సేవ చేయడానికి సిద్ధంగా ఉండటం.

(e) సోదరభావం పెంపుదల: మతం, భాష, ప్రాంతం, కులాలకు అతీతంగా సోదరభావాన్ని ప్రోత్సహించడం.

మహిళల గౌరవాన్ని కించపరిచే ఆచారాలను విడనాడాలి.

(f) సాంస్కృతిక వారసత్వం పరిరక్షణ: భారతదేశ సంస్కృతి, వారసత్వ సంపద విలువను గుర్తించి, దాన్ని పరిరక్షించడం.

(g) పర్యావరణ పరిరక్షణ: అడవులు, నదులు, సరస్సులు, వన్యప్రాణులతో కూడిన సహజ పర్యావరణాన్ని రక్షించి, అభివృద్ధి చేయడం.

(h) శాస్త్రీయ దృక్పథం పెంపుదల: శాస్త్రీయ దృక్పథం, మానవతావాదం, విచారణ, సంస్కరణలను ప్రోత్సహించడం.

(i) ప్రజా ఆస్తి రక్షణ: ప్రజా ఆస్తిని కాపాడటం మరియు హింసను విడనాడటం.

(j) ఉన్నత స్థాయికి కృషి: వ్యక్తిగత మరియు సామూహిక కార్యకలాపాల అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగడానికి ప్రయత్నించడం.

(k) విద్యా విధి (11వ విధి): తల్లిదండ్రులు/సంరక్షకులు 6 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల తమ పిల్లలకు విద్యావకాశాలను కల్పించాలి. (86వ సవరణ, 2002)

ప్రాథమిక విధులు - ఆర్టికల్ 51A

పరిచయం

- ఏర్పడిన సంవత్సరం: 42వ రాజ్యాంగ సవరణ చట్టం, 1976 ద్వారా చేర్చబడింది.
- కమిటీ: స్వరణ్ సింగ్ కమిటీ సిఫార్సుల మేరకు.
- విభాగం: రాజ్యాంగంలోని పార్ట్ IV-A లోనిది.
- మొదట: మొదట 10 విధులు మాత్రమే ఉన్నాయి.
- ప్రస్తుతం: 86వ సవరణ, 2002 ద్వారా 11వ విధిని చేర్చారు.

ముఖ్య రాజ్యాంగ సవరణలు

- 42వ సవరణ చట్టం, 1976: ఈ సవరణ ద్వారా రాజ్యాంగంలో 10 ప్రాథమిక విధులు చేర్చబడ్డాయి.
- 86వ సవరణ చట్టం, 2002: ఈ సవరణ ద్వారా 11వ విధిని (విద్య) చేర్చారు.

ముఖ్య కేసులు

- ఏఐఐఎంఎస్ విద్యార్థుల యూనియన్ vs ఏఐఐఎంఎస్ (2001): ప్రాథమిక హక్కులతో పాటు ప్రాథమిక విధులు కూడా సమాన ప్రాముఖ్యత కలిగి ఉంటాయని కోర్టు పేర్కొంది.
- ఎం.సి. మెహతా vs యూనియన్ ఆఫ్ ఇండియా (1986): పర్యావరణ పరిరక్షణ అనేది పౌరుల ప్రాథమిక విధి అని కోర్టు నిర్ధారించింది.

రంగనాథ్ మిశ్రా కమిషన్ నివేదిక (1999)

ప్రాథమిక విధులను అమలు చేయడానికి చట్టపరమైన శిక్షలు అవసరమా అనే అంశంపై చర్చించింది.

ప్రాముఖ్యత

- స్వభావం: ఈ విధులు న్యాయబద్ధంగా అమలు చేయబడవు (non-enforceable), కానీ ప్రభుత్వ విధానాలు మరియు చట్టాల రూపకల్పనలో మార్గదర్శకాలుగా పనిచేస్తాయి.
- విలువ: కోర్టులు కొన్ని సందర్భాల్లో తీర్పులను అన్వయించడానికి (interpretation) వీటిని ఒక సాధనంగా ఉపయోగించాయి.

భారత రాష్ట్రపతి యొక్క అధికారాలు

2. శాసన అధికారాలు (Legislative Powers)

- పార్లమెంట్ సమావేశాలు: పార్లమెంట్‌ను సమావేశ పరచడం లేదా వాయిదా వేయవచ్చు మరియు లోక్‌సభను రద్దు చేయవచ్చు.
- సంయుక్త సమావేశం: పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేయవచ్చు (స్పీకర్ దీనికి అధ్యక్షత వహిస్తారు).
- నామినేషన్లు: సాహిత్యం, సైన్స్, కళ మరియు సామాజిక సేవలో ప్రత్యేక నైపుణ్యం ఉన్న 12 మందిని రాజ్యసభకు నామినేట్ చేస్తారు.
- ప్రసంగాలు & సందేశాలు: ప్రతి సార్వత్రిక ఎన్నికల తర్వాత మొదటి సమావేశం మరియు ప్రతి సంవత్సరం మొదటి సమావేశంలో పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగిస్తారు.
- ప్రిసైడింగ్ ఆఫీసర్: సభలో స్పీకర్, డిప్యూటీ స్పీకర్, చైర్మన్ మరియు డిప్యూటీ చైర్మన్ పదవులు ఖాళీగా ఉన్నప్పుడు, ఆ సభ కార్యకలాపాలకు అధ్యక్షత వహించడానికి ఒక సభ్యుడిని నియమించవచ్చు.
- సభ్యుల అనర్హత: ఎన్నికల సంఘంతో సంప్రదించి, పార్లమెంట్ సభ్యుల అనర్హతపై నిర్ణయం తీసుకుంటారు.
- బిల్లుల ప్రవేశానికి ముందస్తు అనుమతి అవసరం:
  - భారత సంఘటిత నిధి నుండి ఖర్చు చేసే బిల్లులు.
  - రాష్ట్ర సరిహద్దుల మార్పు లేదా కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు సంబంధించిన బిల్లులు.
  - ద్రవ్య బిల్లులు.
  - రాష్ట్రాల ప్రయోజనాలకు సంబంధించిన పన్నులు, సుంకాలు, వ్యవసాయ ఆదాయం మొదలైనవాటిని మార్చే బిల్లులు.

భారత రాష్ట్రపతి యొక్క అధికారాలు


2. శాసన అధికారాలు (Legislative Powers)
బిల్లులకు ఆమోదం:
పార్లమెంట్ బిల్లులు:
ఆమోదాన్ని తెలియజేస్తారు.
ఆమోదాన్ని నిలిపివేస్తారు.
పునఃపరిశీలన కోసం తిరిగి పంపుతారు (ద్రవ్య బిల్లు కాకపోతే).
అయితే, సవరణలతో లేదా సవరణలు లేకుండా పార్లమెంటు బిల్లును మళ్ళీ ఆమోదించినట్లయితే, రాష్ట్రపతి బిల్లుకు తన ఆమోదాన్ని ఇవ్వాలి.
రాష్ట్ర బిల్లులు (గవర్నర్ రిజర్వ్ చేసినవి):
ఆమోదాన్ని తెలియజేస్తారు.
ఆమోదాన్ని నిలిపివేస్తారు.
పునఃపరిశీలన కోసం తిరిగి పంపమని గవర్నర్‌కు ఆదేశిస్తారు (ద్రవ్య బిల్లు కాకపోతే).
గమనిక: రాష్ట్ర శాసనసభ తిరిగి పంపిన బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తప్పనిసరి కాదు.
ఆర్డినెన్స్‌లు: పార్లమెంట్ సమావేశాల్లో లేనప్పుడు ఆర్డినెన్స్‌లను జారీ చేయవచ్చు.
నివేదికలు: CAG, UPSC, ఫైనాన్స్ కమిషన్ వంటి సంస్థల నివేదికలను పార్లమెంట్ ముందు ఉంచుతారు.
అండమాన్ మరియు నికోబార్ దీవులు, లక్షద్వీప్, దాద్రా మరియు నాగర్ హవేలి మరియు డామన్, డయు మరియు లడఖ్ లలో శాంతి, పురోగతి మరియు మంచి ప్రభుత్వం కోసం రాష్ట్రపతి నిబంధనలు రూపొందించవచ్చు.
పుదుచ్చేరి విషయంలో కూడా, రాష్ట్రపతి నిబంధనలు రూపొందించడం ద్వారా చట్టాన్ని రూపొందించవచ్చు, కానీ అసెంబ్లీ సస్పెండ్ చేయబడినప్పుడు లేదా రద్దు చేయబడినప్పుడు మాత్రమే.


పార్లమెంటు మరియు రాష్ట్రపతి అధికారాలు
(Articles 87-88)
ఆర్టికల్ 87 – రాష్ట్రపతి ప్రత్యేక ప్రసంగం
వివరణ: కొత్త లోక్‌సభ ఏర్పడినప్పుడు మరియు ప్రతి సంవత్సరం మొదటి సెషన్‌లో రాష్ట్రపతి చేసే తప్పనిసరి ప్రసంగం.
క్లాజ్ (1):
సంద ర్భాలు:
సాధారణ ఎన్నికల తర్వాత మొదటి సమావేశం.
ప్రతి సంవత్సరం మొదటి సమావేశం.
ప్రసంగ సారాంశం: ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలు మరియు లక్ష్యాలు.
క్లాజ్ (2): చర్య: సభలు "ధన్యవాద తీర్మానం" (Motion of Thanks) ఆమోదిస్తాయి.
రాజ్యాంగ సవరణలు :
42వ సవరణ (1976): "ప్రతి సంవత్సరం మొదటి సమావేశం" నిబంధనను తొలగించారు.
44వ సవరణ (1978): పైన తొలగించిన నిబంధనను తిరిగి చేర్చారు.
ముఖ్యమైన కేసు: Rameshwar Prasad vs Union of India (2006): రాష్ట్రపతి ప్రసంగంలోని విధానపరమైన అంశాలను కోర్టులు ప్రశ్నించలేవని తీర్పు.
ఆర్టికల్ 88 – మంత్రులు మరియు అటార్నీ-జనరల్ హక్కులు
వివరణ: సభా కార్యకలాపాల్లో మంత్రులు మరియు అటార్నీ-జనరల్ పాల్గొనే హక్కులు.
హక్కులు:
రెండు సభలలో మాట్లాడవచ్చు.
సమావేశాల్లో పాల్గొనవచ్చు.
పార్లమెంటరీ కమిటీలలో సభ్యులుగా ఉండవచ్చు మరియు చర్చించవచ్చు.
పరిమితి: ఓటు వేసే హక్కు మాత్రం ఉండదు (వారు సభ్యులు కాని సభలో).
ముఖ్యమైన కేసు: P.V. Narasimha Rao vs State (1998): సభలో సభ్యులు మరియు మంత్రుల స్వేచ్ఛ, హక్కులు పరిమితమని స్పష్టం చేసింది.

- ఆర్టికల్స్ 110, 111
  - కేంద్ర అంశం: ఆర్థిక & శాసన ప్రక్రియలు
    - ఆర్టికల్ 110 – ద్రవ్య బిల్లు నిర్వచనం (Definition of Money Bill)
      - ఏ బిల్లును "ద్రవ్య బిల్లు"గా పరిగణించాలో స్పష్టంగా నిర్వచించడం.
      - నిర్వచనం (Clause 1): ద్రవ్య బిల్లులో ఏముంటాయి ?
        - పన్నుల విధింపు, రద్దు, లేదా మార్పు.
        - ప్రభుత్వం రుణాలు తీసుకోవడం.
        - భారత సంఘటిత నిధి కి సంబంధించిన చెల్లింపులు/ ఉపసంహరణలు.
        - భారత ఆగంతుక నిధి కి సంబంధించిన విషయాలు.
        - డబ్బు నిల్వలు లేదా ఆర్థిక వ్యవహారాలు.
      - Clause (2): Money Bill లో ఇతర విషయాలు చేర్చరాదు.
      - స్పీకర్ పాత్ర (Clause 3):
        - ఒక బిల్లు ద్రవ్య బిల్లా కాదా అని ధృవీకరించే అధికారం లోక్‌సభ స్పీకర్‌దే.
        - ఆయన నిర్ణయమే అంతిమం.
    - ఆర్టికల్ 111 – బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం (Assent to Bills)
      - ఉద్దేశ్యం: పార్లమెంట్ ఆమోదించిన బిల్లులు చట్టంగా మారే ప్రక్రియలో రాష్ట్రపతి పాత్రను నిర్దేశించడం.
      - రాష్ట్రపతి అధికారాలు:
        - 1. ఆమోదం (Assent): బిల్లు చట్టంగా మారుతుంది.
        - 2. నిలుపుదల (Withhold Assent): బిల్లును నిలిపివేయవచ్చు. (సాధారణ బిల్లులకు మాత్రమే)
        - 3. పునఃపరిశీలనకు పంపడం
        - సాధారణ బిల్లులను మాత్రమే తిరిగి పంపగలరు.
        - ద్రవ్య బిల్లులను తిరిగి పంపలేరు.
        - సభలు మళ్ళీ ఆమోదిస్తే, రాష్ట్రపతి తప్పనిసరిగా ఆమోదించాలి.
      - ముఖ్యమైన కేసులు:
        - షంషేర్ సింగ్ (1974): రాష్ట్రపతి తన అధికారాలను మంత్రివర్గ సలహా మేరకే ఉపయోగించాలి.
        - పురుషోత్తమన్ నంబూద్రి (1962): రాష్ట్రపతి ఆమోదం పొందిన తర్వాత చట్టం యొక్క చెల్లుబాటును ప్రశ్నించలేరు.

లోకసభ vs రాజ్యసభ

పోలిక ఆధారం	లోక్ సభ	రాజ్య సభ
మునుపటి పేరు	ఫెడరల్ అసెంబ్లీ	కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్
రాజ్యాంగ నిబంధన	ఆర్టికల్ 81	ఆర్టికల్ 80
సభ్యత్వానికి కనీస వయస్సు	25 సంవత్సరాలు	30 సంవత్సరాలు
సభ పదవీకాలం	5 సంవత్సరాలు	శాశ్వత సభ, ప్రతి 2 సంవత్సరాలకు 1/3 వంతు సభ్యులు పదవీ విరమణ చేస్తారు
సభ్యుని పదవీకాలం	5 సంవత్సరాలు	6 సంవత్సరాలు
సభకు అధ్యక్షత వహించేది	స్పీకర్, ఎన్నుకోబడతారు	భారత ఉపరాష్ట్రపతి
కూర్పు	గరిష్ట బలం 550 (530 రాష్ట్రాలకు మరియు 20 కేంద్రపాలిత ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తాయి). ప్రస్తుత బలం 543 మంది సభ్యులు.	గరిష్ట బలం 250 (238 మంది ఎన్నుకోబడతారు మరియు 12 మంది నామినేట్ చేయబడతారు). ప్రస్తుత బలం 245 మంది సభ్యులు.
ఎలక్టోరల్ కాలేజ్	ఒక నిర్దిష్ట నియోజకవర్గంలో 18 ఏళ్లు పైబడిన భారతీయ పౌరులు	రాష్ట్ర శాసనసభ (MLAs) సభ్యులు మరియు శాసనసభ ఉన్న కేంద్రపాలిత ప్రాంతాల సభ్యులు
ఎన్నికల పద్ధతి	ఫస్ట్ పాస్ట్ ది పోస్ట్ (FPTP) విధానం	దామాషా ప్రాతినిధ్యం ద్వారా ఎన్నుకోబడతారు.
ప్రధాన పాత్ర	శాసనం, కార్యనిర్వాహకవర్గంపై నియంత్రణ మరియు ఆర్థిక అధికారాలు.	శాసనం, రాష్ట్రాల ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించడం, కొత్త అఖిల భారత సర్వీసులను సృష్టించడం, తనిఖీలు మరియు సమతుల్యత.

సాధారణ బిల్లు vs ద్రవ్య బిల్లు

లక్షణం	సాధారణ బిల్లు (Ordinary Bill)	ద్రవ్య బిల్లు (Money Bill)
ప్రవేశపెట్టే సభ	పార్లమెంటులోని ఏ సభలోనైనా (లోక్‌సభ లేదా రాజ్యసభ) ప్రవేశపెట్టవచ్చు.	కేవలం లోక్‌సభలో మాత్రమే ప్రవేశపెట్టాలి.
రాష్ట్రపతి సిఫార్సు	ఈ బిల్లును ప్రవేశపెట్టడానికి రాష్ట్రపతి సిఫార్సు అవసరం లేదు.	లోక్‌సభలో ప్రవేశపెట్టడానికి ముందు రాష్ట్రపతి సిఫార్సు తప్పనిసరి.
ఎవరు ప్రవేశపెడతారు?	ప్రభుత్వ మంత్రి లేదా ప్రైవేట్ సభ్యుడు (ఏ సభ్యుడైనా) ప్రవేశపెట్టవచ్చు.	కేవలం ప్రభుత్వ మంత్రి మాత్రమే ప్రవేశపెట్టగలరు.
రాజ్యసభ పాత్ర	రాజ్యసభ ఈ బిల్లును తిరస్కరించవచ్చు, సవరించవచ్చు లేదా ఆమోదించవచ్చు.	రాజ్యసభ ఈ బిల్లును తిరస్కరించలేదు లేదా సవరించలేదు. కేవలం సిఫార్సులు మాత్రమే చేయగలదు.
రాజ్యసభ కాలపరిమితి	రాజ్యసభ ఈ బిల్లును 6 నెలల వరకు తన వద్ద ఉంచుకోవచ్చు.	రాజ్యసభ 14 రోజులలోపు తన సిఫార్సులతో లేదా సిఫార్సులు లేకుండా బిల్లును లోక్‌సభకు తిరిగి పంపాలి.
స్పీకర్ ఆమోదం	లోక్‌సభ నుండి రాజ్యసభకు పంపే ముందు స్పీకర్ ఆమోదం అవసరం లేదు.	లోక్‌సభ నుండి రాజ్యసభకు పంపే ముందు స్పీకర్ ఆమోదం తప్పనిసరి. ఈ బిల్లు ద్రవ్య బిల్లా కాదా అని ధృవీకరించేది స్పీకరే.
రాష్ట్రపతి ఆమోదం	రెండు సభలు ఆమోదించిన తర్వాతే రాష్ట్రపతి ఆమోదం కోసం పంపుతారు.	కేవలం లోక్‌సభ ఆమోదం పొందిన తర్వాత రాష్ట్రపతి ఆమోదం కోసం పంపవచ్చు (రాజ్యసభ ఆమోదంతో సంబంధం లేకుండా).

అంశం/అధికారం	రాష్ట్రపతి	గవర్నర్
ఆర్థిక అధికారాలు	వార్షిక బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టేలా చూస్తారు. ద్రవ్య బిల్లులను (Money Bills) ఈయన సిఫార్సుతోనే లోక్‌సభలో ప్రవేశపెట్టాలి. భారత ఆగంతుక నిధి (Contingency Fund of India) ఈయన నియంత్రణలో ఉంటుంది.	రాష్ట్ర బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టేలా చూస్తారు. ద్రవ్య బిల్లులను ఈయన సిఫార్సుతోనే శాసనసభలో ప్రవేశపెట్టాలి. రాష్ట్ర ఆగంతుక నిధి (Contingency Fund of State) ఈయన నియంత్రణలో ఉంటుంది.
న్యాయ & క్షమాభిక్ష అధికారాలు	అధికరణ 72 ప్రకారం, కేంద్ర చట్టాల ఉల్లంఘన, సైనిక కోర్టుల (Court-Martial) శిక్షలు, మరియు మరణశిక్ష కేసులలో క్షమాభిక్ష ప్రసాదించగలరు.	అధికరణ 161 ప్రకారం, రాష్ట్ర చట్టాల ఉల్లంఘన కేసులలో క్షమాభిక్ష ప్రసాదించగలరు. సైనిక కోర్టు శిక్షల విషయంలో అధికారం లేదు. మరణశిక్షను క్షమించలేరు, కానీ దానిని వాయిదా వేయగలరు, తగ్గించగలరు లేదా మార్చగలరు.
విచక్షణాధికారాలు	రాజ్యాంగబద్ధమైన విచక్షణాధికారాలు లేవు. కేవలం కొన్ని సందర్భోచిత (Situational) విచక్షణాధికారాలు మాత్రమే ఉన్నాయి (ఉదా. హంగ్ పార్లమెంట్ ఏర్పడినప్పుడు).	రాజ్యాంగబద్ధమైన మరియు సందర్భోచిత విచక్షణాధికారాలు రెండూ ఉన్నాయి. (ఉదా. బిల్లును రాష్ట్రపతికి రిజర్వ్ చేయడం, రాష్ట్రపతి పాలన సిఫార్సు చేయడం).
అత్యవసర అధికారాలు	జాతీయ (Art. 352), రాష్ట్ర (Art. 356), మరియు ఆర్థిక (Art. 360) అత్యవసర పరిస్థితులను ప్రకటించే ఏకైక అధికారం రాష్ట్రపతికి ఉంది.	ఎటువంటి అత్యవసర అధికారాలు లేవు. కేవలం రాష్ట్రంలో రాజ్యాంగ యంత్రాంగం విఫలమైందని భావిస్తే, రాష్ట్రపతి పాలన (Art. 356) కోసం రాష్ట్రపతికి నివేదిక పంపగలరు.
దౌత్య & సైనిక అధికారాలు	అంతర్జాతీయ ఒప్పందాలు మరియు సంధులు రాష్ట్రపతి పేరు మీద జరుగుతాయి. యుద్ధాన్ని ప్రకటించే మరియు శాంతిని నెలకొల్పే అధికారం ఉంది. సాయుధ దళాల సుప్రీం కమాండర్.	ఎటువంటి దౌత్య లేదా సైనిక అధికారాలు లేవు.

క్షమాభిక్ష అధికారాల తులనాత్మక పట్టిక

అంశం	రాష్ట్రపతి (అధికరణ 72)	గవర్నర్ (అధికరణ 161)
పరిధి	కేంద్ర చట్టాల ఉల్లంఘన	రాష్ట్ర చట్టాల ఉల్లంఘన
సైనిక కోర్టు శిక్షలు	క్షమాభిక్ష ప్రసాదించగలరు	అధికారం లేదు
మరణశిక్ష (క్షమాభిక్ష - Pardon)	పూర్తిగా క్షమించగలరు	అధికారం లేదు

Target Group 3

చాప్టర్ : సుప్రీం కోర్ట్


ఆర్టికల్స్ 124, 125,126
కేంద్ర అంశం: సుప్రీంకోర్టు ఏర్పాటు, న్యాయమూర్తుల నియామకం మరియు జీతభత్యాలు
ఆర్టికల్ 124 – సుప్రీంకోర్టు ఏర్పాటు మరియు నిర్మాణం
క్లాజ్ (1): ఏర్పాటు
భారతదేశానికి ఒక సుప్రీంకోర్టు ఉంటుంది (1 CJI + పార్లమెంట్ నిర్ణయించిన ఇతర న్యాయమూర్తులు).
ప్రస్తుత బలం: 1 CJI + 33 న్యాయమూర్తులు = 34.
క్లాజ్ (2): నియామకం (Appointment)
న్యాయమూర్తులను రాష్ట్రపతి నియమిస్తారు.
కొలీజియం వ్యవస్థ (Collegium System): CJI మరియు నలుగురు సీనియర్ న్యాయమూర్తుల సలహా మేరకు నియామకం జరుగుతుంది.
క్లాజ్ (3): అర్హతలు (Qualifications)
భారత పౌరుడై ఉండాలి.
5 ఏళ్లు హైకోర్టు న్యాయమూర్తిగా లేదా 10 ఏళ్లు హైకోర్టు న్యాయవాదిగా అనుభవం ఉండాలి.
క్లాజ్ (4): తొలగింపు
పార్లమెంట్ ఆమోదంతో మహాభియోగ తీర్మానం (Impeachment) ద్వారా మాత్రమే తొలగించగలరు.
ఆర్టికల్ 125 – న్యాయమూర్తుల జీతభత్యాలు (Salaries of Judges)
న్యాయమూర్తుల ఆర్థిక స్వాతంత్ర్యాన్ని, తద్వారా న్యాయవ్యవస్థ స్వతంత్రతను కాపాడటం.
నిబంధనలు:
జీతభత్యాలను పార్లమెంట్ ఒక చట్టం ద్వారా నిర్ణయిస్తుంది.
జీతాలు భారత సంఘటిత నిధి (Consolidated Fund of India) నుండి చెల్లించబడతాయి (దీనిపై పార్లమెంటులో ఓటింగ్ ఉండదు).
ఒక న్యాయమూర్తి నియామకం తర్వాత, వారి జీతభత్యాలను వారికి నష్టం కలిగించేలా తగ్గించరాదు.
ఆర్టికల్ 126 – తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (Acting Chief Justice) నియామకం
నియామకం ఎప్పుడు:
ప్రధాన న్యాయమూర్తి (CJI) పదవి ఖాళీగా ఉన్నప్పుడు.
CJI అనారోగ్యం లేదా ఇతర కారణాల వల్ల విధులకు హాజరు కాలేనప్పుడు.
నియామక అధికారి: రాష్ట్రపతి.
తాత్కాలిక CJIకి, శాశ్వత CJIకి ఉన్న అన్ని అధికారాలు ఉంటాయి.
కేసు: UOI VS ప్రతిభా బెనర్జీ (1995): తాత్కాలిక CJI నియామకంలో సాధారణంగా సీనియారిటీ సూత్రాన్ని పాటిస్తారు.

చాప్టర్ : హై కోర్ట్


ఆర్టికల్ 214 & 215
ఆర్టికల్ 214 – రాష్ట్రాలకు హైకోర్టులు
ప్రధాన ఉద్దేశ్యం:
ప్రతి రాష్ట్రానికి తప్పనిసరిగా ఒక హైకోర్ట్ ఉండాలి.
ఇది రాష్ట్ర స్థాయిలో అత్యున్నత న్యాయస్థానం.
లక్ష్యాలు:
రాష్ట్రంలో న్యాయపాలన సమానత్వం.
దిగువ కోర్టులపై పర్యవేక్షణ అధికారం (Article 227).
రాజ్యాంగ సవరణలు:
7వ సవరణ (1956): రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలకు/కేంద్రపాలిత ప్రాంతాలకు ఉమ్మడి హైకోర్టులు ఏర్పాటు చేసేందుకు వీలు కల్పించింది.
36వ సవరణ (1975): సిక్కిం రాష్ట్రం కోసం ప్రత్యేక హైకోర్టు ఏర్పాటు.
ముఖ్యమైన కేసులు:
A.P. High Court Advocates' Assn. v. UOI (2019): ఈ అధికరణం ప్రకారమే ఆంధ్రప్రదేశ్‌కు అమరావతిలో కొత్త హైకోర్టు ఏర్పాటు చట్టబద్ధమని నిర్ధారించింది.
ఆర్టికల్ 215 – హైకోర్టులు "కోర్ట్ ఆఫ్ రికార్డ్"
అర్థం
ప్రతి హైకోర్టు ఒక "కోర్ట్ ఆఫ్ రికార్డ్" గా పనిచేస్తుంది.
రికార్డుల భద్రత: హైకోర్టు తీర్పులు, కార్యకలాపాలు శాశ్వతంగా భద్రపరచబడతాయి.
న్యాయపరమైన ఆధారం (Precedent): ఈ తీర్పులు భవిష్యత్ కేసులలో దిగువ కోర్టులకు మార్గదర్శకంగా పనిచేస్తాయి.
విశ్వసనీయత: ఈ రికార్డులను వేరే ఏ కోర్టులోనూ ప్రశ్నించడానికి వీల్లేదు.
విశేష అధికారం:
కోర్టు ధిక్కరణ: తనను లేదా తన తీర్పులను అవమానించిన వారిని శిక్షించే అధికారం హైకోర్టుకు ఉంటుంది.
ఇది సుప్రీం కోర్టుకు ఆర్టికల్ 129 కింద ఉన్న అధికారంతో సమానం.
ముఖ్యమైన కేసులు:
Sukhdev Singh Sodhi Case (1954): కోర్టు ధిక్కరణపై శిక్షించే అధికారం హైకోర్టుకు స్వాభావికంగా (inherent) ఉంటుందని, దానిని చట్టాల ద్వారా పరిమితం చేయలేరని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.
E.M.S. Namboodiripad Case (1970): కోర్టు గౌరవాన్ని కాపాడేందుకు ఈ అధికరణం చాలా కీలకమని ధృవీకరించింది.

PART VIII: కేంద్రపాలిత ప్రాంతాలు


కేంద్రపాలిత ప్రాంతాల (UT) పరిపాలన: ఆర్టికల్స్ 239, 239A
ఆర్టికల్ 239 – యూనియన్ టెరిటరీల పరిపాలన (Administration of UTs)
క్లాజ్ (1) - పరిపాలన విధానం
నిర్వహణ: భారత రాష్ట్రపతి (President)
ప్రతినిధి: రాష్ట్రపతి నియమించిన "అడ్మినిస్ట్రేటర్" (Administrator)
విధి: రాష్ట్రపతి సూచనల మేరకు అడ్మినిస్ట్రేటర్ పరిపాలన చేస్తారు.
క్లాజ్ (2) - అదనపు బాధ్యతలు
అధికారం: ఒకే అడ్మినిస్ట్రేటర్‌కు ఒకటి కంటే ఎక్కువ UTల బాధ్యతను రాష్ట్రపతి అప్పగించవచ్చు.
రాజ్యాంగ సవరణ
7వ సవరణ (1956):
"Part C" & "Part D" రాష్ట్రాలు రద్దు చేయబడ్డాయి.
"యూనియన్ టెరిటరీస్" (Union Territories) అనే పదం ప్రవేశపెట్టబడింది.
ప్రధాన కేసు
T.M. కన్నియన్ v. ITO (1968):
తీర్పు: UTలు రాష్ట్రాలు కావు; అవి పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో ఉంటాయి.
ఆర్టికల్ 239A – కొన్ని UTలకు స్థానిక శాసనసభలు/మంత్రివర్గాల ఏర్పాటు
రాజ్యాంగ సవరణ (మూలం)
14వ సవరణ (1962): ఈ ఆర్టికల్ చేర్చబడింది.
లక్ష్యం: పాండిచ్చేరి (Puducherry) వంటి UTలకు పరిమిత స్వయంప్రతిపత్తి (limited self-governance) ఇవ్వడం.
క్లాజ్ (1) - పార్లమెంట్ చట్టం ద్వారా UTలకు కింది వాటిని ఏర్పాటు చేయవచ్చు:
శాసనసభ (Legislature) (ఎన్నికైన/నామినేటెడ్ సభ్యులతో)
మంత్రివర్గం (Council of Ministers)
లేదా రెండూ.
క్లాజ్ (2) - అధికారాల నిర్దేశం
వివరణ: పార్లమెంట్ చట్టమే ఆ శాసనసభ/మంత్రివర్గం యొక్క శక్తులు, విధులు, మరియు బాధ్యతలను నిర్దేశిస్తుంది.
ప్రధాన కేసు
A. తంగల్ కుంజు ముసలియార్ v. M. వెంకటాచలం పొట్టి (1956):
తీర్పు: UTలలో శాసన శక్తి పార్లమెంట్ నుండే ఉద్భవిస్తుంది.

నదుల సంబంధిత వివాదాలు (ఆర్టికల్ 262-263)


నదుల సంబంధిత వివాదాలు ఆర్టికల్స్ (262 & 263)
ఆర్టికల్ 262 (అంతర్-రాష్ట్ర నదీ జలాల వివాదాల పరిష్కారం)
క్లాజ్ (1) - పార్లమెంట్ చట్టం
వివరణ: అంతర్-రాష్ట్ర నదులు లేదా నదీ లోయల నీటి వినియోగం, పంపిణీ, లేదా నియంత్రణపై వివాదాల పరిష్కారానికి పార్లమెంట్ చట్టం (Law) చేయవచ్చు.
ఉదాహరణ చట్టం: దీని ఆధారంగానే "Inter-State River Water Disputes Act, 1956" రూపొందించబడింది.
క్లాజ్ (2) - న్యాయస్థానాల పరిధిపై నిషేధం
వివరణ: పార్లమెంట్ చట్టం ద్వారా, ఈ నీటి వివాదాల విషయంలో సుప్రీంకోర్టు లేదా ఇతర కోర్టులకు అధికార పరిధి (Jurisdiction) ఉండదని నిర్దేశించవచ్చు.
ఫలితం: వివాదాలను కోర్టులు కాకుండా, ట్రిబ్యునల్స్ ద్వారా పరిష్కరించాలి.
ముఖ్య కేసులు
స్టేట్ ఆఫ్ కర్ణాటక v. స్టేట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (2000): ఆర్టికల్ 262(2) ప్రకారం నీటి వివాదాలపై కోర్టులకు జ్యూరిస్డిక్షన్ ఉండదని, ట్రిబ్యునల్ తీర్పు తుది (final)గా పరిగణించబడుతుందని సుప్రీంకోర్టు తెలిపింది.
స్టేట్ ఆఫ్ తమిళనాడు v. స్టేట్ ఆఫ్ కర్ణాటక (కావేరీ వివాదం, 2018): ట్రిబ్యునల్ తీర్పు తుది అయినప్పటికీ, ఆర్టికల్ 262 నిషేధం ఉన్నా, సుప్రీంకోర్టుకు రాజ్యాంగ సమీక్ష హక్కు (పరిమితమైనది) ఉంటుందని పేర్కొంది.
నర్మదా బచావ్ ఆందోళన్ v. యూనియన్ ఆఫ్ ఇండియా (2000): ట్రిబ్యునల్ తీర్పు రాష్ట్రాలపై బంధనాత్మకమైనది (binding), మరియు న్యాయ సమీక్ష (judicial review) చాలా పరిమితం.

నదుల సంబంధిత వివాదాలు


నదుల సంబంధిత వివాదాలు ఆర్టికల్స్ 262 & 263
ఆర్టికల్ 263 (అంతర్-రాష్ట్ర మండలి - Inter-State Council)
ఏర్పాటు: ప్రజా ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్రపతి (President) ఈ మండలిని ఏర్పాటు చేయవచ్చు.
ఉద్దేశ్యం: సహకార సమాఖ్య వ్యవస్థను బలోపేతం చేయడం.
విధులు (Clauses a, b, c):
(a) వివాదాలపై సలహా: రాష్ట్రాల మధ్య తలెత్తిన వివాదాలను విచారించడం (inquiring) మరియు వాటిపై సలహా ఇవ్వడం (advising).
(b) ఉమ్మడి ప్రయోజనాలపై చర్చ: రాష్ట్రాలు, లేదా కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య ఉమ్మడి ప్రయోజనాలు (common interests) ఉన్న అంశాలపై చర్చించడం మరియు పరిశోధించడం (investigating).
(c) విధాన సమన్వయం: కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య విధానాలు మరియు చర్యల మెరుగైన సమన్వయం (better co-ordination) కోసం సిఫార్సులు (recommendations) చేయడం.
ముఖ్య కేసులు (Important Case Laws)
రాజస్థాన్ v. యూనియన్ ఆఫ్ ఇండియా (1977): ఇంటర్-స్టేట్ కౌన్సిల్ అనేది సలహా సంస్థ (Advisory body) మాత్రమే; దాని తీర్మానాలు బంధనాత్మకమైనవి కావు (non-binding).
S.R. బొమ్మై v. యూనియన్ ఆఫ్ ఇండియా (1994): ఇది సహకార సమాఖ్య వ్యవస్థకు ముఖ్య పునాది అని, దీని అమలు కేంద్ర-రాష్ట్ర సంబంధాలను సుస్థిరంగా ఉంచుతుందని కోర్టు అభిప్రాయపడింది.
మండలి వాస్తవ ఏర్పాటు (Establishment):
1990లో రాష్ట్రపతిచే ఏర్పాటు చేయబడింది.
చైర్‌పర్సన్: ప్రధాన మంత్రి (Prime Minister).
సభ్యులు: అందరు ముఖ్యమంత్రులు, UT నిర్వాహకులు, మరియు కొందరు కేంద్ర మంత్రులు.

PART XII: ఆర్థిక వ్యవహారాలు, ఆస్తి, ఒప్పందాలు మరియు దావాలు
CHAPTER I: ఆర్థిక వ్యవహారాలు (Finance)
సాధారణ నిబంధనలు(ఆర్టికల్ 264-267)


భారత రాజ్యాంగం - ఆర్టికల్ 264 – వ్యాఖ్యానం (Interpretation)
ఉద్దేశ్యం: రాజ్యాంగంలోని పార్ట్ XII (ఆర్థిక అంశాలు)లో ఉపయోగించిన "Taxation" మరియు "Law" అనే పదాలకు నిర్వచనం ఇవ్వడం.
క్లాజ్ 1: ‘Taxation’ (పన్ను విధింపు)
వివరణ: "Taxation" అనేది ఏ రకమైన పన్ను (Tax) లేదా సుంకం (Impost) అయినా కావచ్చు.
పరిధి: ఇది సాధారణ (General), స్థానిక (Local), లేదా ప్రత్యేక (Special) పన్నులన్నింటికీ వర్తిస్తుంది.
ఉదాహరణ: ఆదాయపు పన్ను, ఆస్తి పన్ను, వృత్తి పన్ను.
క్లాజ్ 2: ‘Law’ (చట్టం)
వివరణ: "Law" అంటే కేవలం పార్లమెంట్/ శాసనసభ చట్టాలు (Acts) మాత్రమే కాదు.
పరిధి: చట్టబలం (Force of Law) కలిగిన ఆర్డినెన్స్‌లు (Ordinance), ఆదేశాలు (Order), బై-లాలు (Bye-law), నియమాలు (Rule) లేదా రెగ్యులేషన్‌లు (Regulation) కూడా దీని కిందకే వస్తాయి.
ముఖ్య కేసులు (Case Laws)
K.T. మూపిల్ నాయర్ v. స్టేట్ ఆఫ్ కేరళ (1961): "Taxation" అనే పదానికి ఆర్టికల్ 264లో విస్తృత అర్థం ఉంది, కానీ అది ఆర్టికల్ 265 ప్రకారం చట్టబద్ధంగా ఉండాలి. ఏకపక్ష పన్ను విధింపు రాజ్యాంగ విరుద్ధం.
గోవింద్ శరన్ గంగా శరన్ v. CST (1985): పన్ను విధింపుకు చట్టపరమైన ఆధారం ఉండాలని, పన్నుకు ఉండాల్సిన ముఖ్య లక్షణాలను (పన్ను పరిధి, బాధ్యులు, రేటు, చట్ట అధికారం) కోర్టు స్పష్టం చేసింది.

కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య ఆదాయ పంపిణీ


భారత రాజ్యాంగం
-
ఆర్టికల్ 268
(కేంద్రం విధించి, రాష్ట్రాలు వసూలు చేసి, వినియోగించుకునే పన్నులు)
క్లాజ్ (1): Levy by Union, Collection by State
వివరణ: కొన్ని పన్నులు (యూనియన్ లిస్ట్‌లోని స్టాంప్ డ్యూటీలు, మెడిసినల్ & టాయిలెట్ ప్రిపరేషన్స్‌పై ఎక్సైజ్ డ్యూటీలు) కేంద్ర ప్రభుత్వం విధిస్తుంది (Levy).
వసూలు: వాటిని రాష్ట్రాలు వసూలు (Collect) చేస్తాయి (కేంద్ర పాలిత ప్రాంతాల్లో తప్ప).
క్లాజ్ (2): Assignment of Proceeds (ఆదాయం కేటాయింపు)
వివరణ: ఈ పన్నుల ద్వారా వసూలైన ఆదాయం Consolidated Fund of India (CFI) లోకి వెళ్లదు.
ఫలితం: అది నేరుగా ఆయా రాష్ట్రాలకే చెందుతుంది (Assigned to that State).
రాజ్యాంగ సవరణలు (Constitutional Amendments)
80వ సవరణ (2000): ఇది పన్నుల పంపిణీ యొక్క "ప్రత్యామ్నాయ పథకాన్ని" (Alternative scheme of devolution) ప్రవేశపెట్టింది, ఇది ఆర్టికల్ 268 యొక్క విస్తృత సందర్భాన్ని ప్రభావితం చేసింది, అయితే ఆర్టికల్ wording మారలేదు.
ముఖ్య కేసులు (Important Case Laws)
M.P. సిమెంట్ మాన్యుఫాక్చరర్స్ v. స్టేట్ ఆఫ్ M.P. (2004): మెడిసినల్ ప్రిపరేషన్స్‌పై ఎక్సైజ్ సుంకాన్ని కేంద్రం విధించినా (Entry 84, Union List), ఆర్టికల్ 268 ప్రకారం రాష్ట్రం వసూలు చేస్తుందని, ఆదాయం రాష్ట్రానికే చెందుతుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.
హోచెస్ట్ ఫార్మాస్యూటికల్స్ v. స్టేట్ ఆఫ్ బీహార్ (1983): ఈ పన్నులు స్వభావరీత్యా (Character) యూనియన్ వి, కానీ సేకరణ మరియు ప్రయోజనం (Collection and Benefit) రీత్యా రాష్ట్రానివి అని ధృవీకరించింది.

అధ్యాయం-III: ఆస్తులు, ఒప్పందాలు, హక్కులు, బాధ్యతలు, విధులు మరియు కేసులు


భారత రాజ్యాంగం - ఆర్టికల్ 294 – కొన్ని సందర్భాల్లో ఆస్తులు, హక్కులు, బాధ్యతల బదిలీ (బ్రిటిష్ ఇండియా నుండి)
ఉద్దేశ్యం: బ్రిటిష్ పాలన నుండి స్వతంత్ర భారత ప్రభుత్వానికి మరియు రాష్ట్రాలకు ఆస్తులు, బాధ్యతలు ఎలా బదిలీ అయ్యాయో చెప్పడం.
క్లాజ్ (a): కేంద్రానికి బదిలీ
వివరణ: రాజ్యాంగం అమల్లోకి రాకముందు, బ్రిటిష్ రాజు (His Majesty) పేరుతో ఉన్న "డొమినియన్ ఆఫ్ ఇండియా" (భారత ప్రభుత్వం) యొక్క అన్ని ఆస్తులు, భారత యూనియన్‌కు (Union of India) చెందుతాయి.
ఉదాహరణ: పాత బ్రిటిష్ ప్రభుత్వ భవనాలు, సైనిక స్థావరాలు.
క్లాజ్ (b): రాష్ట్రాలకు బదిలీ
వివరణ: "గవర్నర్ ప్రావిన్సుల" (ఉదా: మద్రాస్, బొంబాయి) పేరుతో ఉన్న అన్ని ఆస్తులు, సంబంధిత రాష్ట్రాలకు (Corresponding State) చెందుతాయి.
క్లాజ్ (c): హక్కులు మరియు బాధ్యతల బదిలీ
వివరణ: డొమినియన్ ఆఫ్ ఇండియా లేదా గవర్నర్ ప్రావిన్సులకు ఉన్న అన్ని హక్కులు, అప్పులు (Liabilities), మరియు ఒప్పంద బాధ్యతలు (Obligations) కూడా వరుసగా యూనియన్ మరియు రాష్ట్రాలకు బదిలీ అవుతాయి.
ముఖ్య కేసు
స్టేట్ ఆఫ్ వెస్ట్ బెంగాల్ v. యూనియన్ ఆఫ్ ఇండియా (1963): రాజ్యాంగం ప్రకారం ఆస్తులు, హక్కులు, బాధ్యతలు స్పష్టంగా బదిలీ అయ్యాయని, కేంద్రం మరియు రాష్ట్రాలు చట్టబద్ధ వారసులుగా ఉంటాయని సుప్రీంకోర్టు ధృవీకరించింది.

అధ్యాయం-IV: ఆస్తి హక్కు


ఆర్టికల్ 300A – ఆస్తి హక్కు (Right to Property)
ప్రధాన నిబంధన
వివరణ: "ఏ వ్యక్తి అయినా, చట్టబద్ధమైన అధికారం (Authority of Law) ద్వారా తప్ప, తన ఆస్తి కోల్పోకూడదు." (No person shall be deprived of his property save by authority of law.)
చారిత్రక నేపథ్యం
1978కి ముందు: ఆస్తి హక్కు ఆర్టికల్ 19(1)(f) మరియు ఆర్టికల్ 31ల కింద ప్రాథమిక హక్కు (Fundamental Right)గా ఉండేది.
44వ రాజ్యాంగ సవరణ చట్టం, 1978 (44th Amendment Act, 1978):
మార్పు: ఈ సవరణ ద్వారా ఆర్టికల్ 19(1)(f) మరియు ఆర్టికల్ 31లను రద్దు చేశారు.
కొత్తగా చేర్చింది: ఆర్టికల్ 300Aను Chapter IV (Miscellaneous) కింద కొత్తగా చేర్చారు.
ప్రస్తుత స్థితి: ఇది ఇప్పుడు ప్రాథమిక హక్కు కాదు, కేవలం రాజ్యాంగబద్ధమైన/చట్టపరమైన హక్కు (Constitutional/Legal Right) మాత్రమే.
ముఖ్య భావనలు
"Property" (ఆస్తి): భూమి, భవనాలు, డబ్బు, షేర్లు, మేధో సంపత్తి (IP) వంటి అన్ని రకాల ఆస్తులు.
"Authority of Law" (చట్ట అధికారం): ఇది కేవలం ప్రభుత్వ ఉత్తర్వు (Executive Order) కాదు. ఇది పార్లమెంట్ లేదా రాష్ట్ర శాసనసభ ఆమోదించిన చెల్లుబాటు అయ్యే చట్టం (Valid Legislative Law) అయి ఉండాలి.
కేసులు
బిశంభర్ దయాళ్ చంద్ర మోహన్ v. స్టేట్ ఆఫ్ U.P. (1982):
తీర్పు: చట్టం యొక్క అధికారం లేకుండా కేవలం కార్యనిర్వాహక ఉత్తర్వు (Executive Fiat) ద్వారా ఆస్తిని తీసుకోవడం ఆర్టికల్ 300Aను ఉల్లంఘించడమే.
జిలుభాయ్ నాన్‌భాయ్ ఖచార్ v. స్టేట్ ఆఫ్ గుజరాత్ (1995):
తీర్పు: "Law" అంటే కార్యనిర్వాహక ఉత్తర్వు కాదు, శాసనసభ చేసిన చట్టం మాత్రమేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.
K.T. ప్లాంటేషన్ ప్రై. లి. v. స్టేట్ ఆఫ్ కర్ణాటక (2011):
తీర్పు: "చట్టం" అనేది నిష్పక్షపాతంగా, న్యాయబద్ధంగా మరియు సహేతుకంగా (Fair, Just, and Reasonable) ఉండాలి. ఏకపక్షంగా ఆస్తిని తీసుకోవడాన్ని ఆర్టికల్ 300A నిరోధిస్తుంది.
తుకారాం కానా జోషి v. MIDC (2013):
తీర్పు: ఆస్తిని తీసుకున్నప్పుడు సరైన పరిహారం (Compensation) చెల్లించడం అనేది ఆర్టికల్ 300Aలో అంతర్భాగం. పరిహారం చెల్లించకుండా ఆస్తిని తీసుకోవడం రాజ్యాంగ విరుద్ధం.
సారాంశం
ఆర్టికల్ 300A ప్రభుత్వ ఏకపక్ష (Arbitrary) చర్యల నుండి పౌరుల ఆస్తికి రక్షణ కల్పిస్తుంది.
ఇది "Rule of Law" (చట్ట పాలన) సిద్ధాంతాన్ని బలపరుస్తుంది.

పార్ట్ XIII (ఆర్టికల్స్ 301-307), "భారత భూభాగంలో వర్తకం, వాణిజ్యం మరియు అంతర్వాణిజ్యం"


భారత రాజ్యాంగం - ఆర్టికల్ 301 – భారతదేశ భూభాగం అంతటా వాణిజ్యం, మరియు రాకపోకల స్వేచ్ఛ
ప్రధాన నిబంధన: "ఈ భాగంలోని ఇతర నిబంధనలకు లోబడి (Subject to...), భారతదేశ భూభాగం అంతటా వాణిజ్యం, మరియు రాకపోకలు స్వేచ్ఛగా ఉండాలి."
"పరిమితులకు లోబడి" (Subject to...)
వివరణ: ఆర్టికల్ 301 అందించే స్వేచ్ఛ సంపూర్ణమైనది (Absolute) కాదు.
పరిమితులు: ఇది ఆర్టికల్స్ 302 (పార్లమెంట్ పరిమితులు), 303 (వివక్ష), 304 (రాష్ట్ర పరిమితులు), మరియు 305 (పాత చట్టాలు)లకు లోబడి ఉంటుంది.
"స్వేచ్ఛగా ఉండాలి" (Shall be free)
వివరణ: రాష్ట్రాల మధ్య సరుకుల రవాణాపై పన్ను అడ్డంకులు (Tax Barriers), ఎంట్రీ ట్యాక్సులు, అనుమతుల (Permit) నియమాలు, లేదా చెక్‌పోస్ట్ ఆంక్షలు ఉండకూడదు.
ఉద్దేశ్యం: దేశం మొత్తాన్ని ఒకే ఆర్థిక యూనిట్‌గా (Single Economic Unit) మార్చడం.
రాజ్యాంగ సవరణలు
స్థితి: ఆర్టికల్ 301కు నేరుగా ఎటువంటి సవరణలు జరగలేదు (NOT amended).
పరోక్ష ప్రభావం: 101వ సవరణ (GST) ద్వారా దేశవ్యాప్త పన్ను అడ్డంకులు తొలగిపోవడంతో, ఇది ఆర్టికల్ 301 స్ఫూర్తిని బలోపేతం చేసింది.
ముఖ్య కేసులు
అతియాబరి టీ కో. v. స్టేట్ ఆఫ్ అస్సాం (1961):
తీర్పు: సరుకుల కదలికపై నేరుగా విధించే పన్ను (Tax on Movement of Goods) ఆర్టికల్ 301ను ఉల్లంఘిస్తుంది. కేవలం రెగ్యులేటరీ (నియంత్రణ) పన్నులు మాత్రమే చెల్లుతాయి.
ఆటోమొబైల్ ట్రాన్స్‌పోర్ట్ v. స్టేట్ ఆఫ్ రాజస్థాన్ (1962):
తీర్పు: రోడ్ ట్యాక్స్ చెల్లుతుంది, కానీ అది తప్పనిసరిగా "కాంపెన్సేటరీ" (Compensatory - అంటే అందించిన సేవలకు బదులుగా) స్వభావం కలిగి ఉండాలి.
జిందాల్ స్టెయిన్‌లెస్ లి. v. స్టేట్ ఆఫ్ హర్యానా (2016, 9-జడ్జి బెంచ్):
తీర్పు: ఎంట్రీ ట్యాక్స్ అనేది వివక్షాపూరితంగా (Non-discriminatory) లేకపోతే చెల్లుతుంది. ఆర్టికల్ 301 స్వేచ్ఛ సంపూర్ణం కాదు. (ఇది తాజా authoritative తీర్పు).

పార్ట్ XIV (సర్వీసులు) Articles 308 to 323



భాగం XIV: కేంద్రం మరియు రాష్ట్రాల పరిధిలో ఉన్న సేవలు
అధ్యాయం II: పబ్లిక్ సర్వీస్ కమిషన్లు (Public Service Commissions)


ఆర్టికల్ 315: పబ్లిక్ సర్వీస్ కమిషన్లు (PSC)
ప్రధాన ఉద్దేశ్యం: కేంద్రం (UPSC) మరియు రాష్ట్రాల (SPSC) కోసం స్వతంత్ర నియామక సంస్థల ఏర్పాటు.
క్లాజ్ (1):
నిబంధన: సంఘం (యూనియన్) కోసం UPSC మరియు ప్రతి రాష్ట్రం కోసం SPSC తప్పనిసరి.
వివరణ: సంస్థాగత ఏర్పాటుకు ప్రాథమిక ఆధారం.
క్లాజ్ (2):
నిబంధన: రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలు అంగీకరిస్తే, Joint State PSC (JSPSC) ఏర్పాటు చేయవచ్చు.
వివరణ: ఏర్పాటు పార్లమెంట్ చట్టం ద్వారా జరుగుతుంది.
కేసులు:
1. State of AP vs T. Gopalakrishnan (1968):
తీర్పు: PSC అనేది స్వతంత్ర సంస్థ, ప్రభుత్వం నేరుగా ప్రభావం చూపకూడదు.
1. R. Chitralekha vs State of Mysore (1964):
తీర్పు: PSC సలహా 'బైండింగ్' (తప్పనిసరి) కాదు. ప్రభుత్వం తిరస్కరించవచ్చు, కానీ కారణాలు రికార్డు చేయాలి.

భారత రాజ్యాంగం - 9వ భాగం (పంచాయతీ రాజ్)


భారత రాజ్యాంగం - 9వ భాగం (పంచాయతీ రాజ్)
1. చట్టపరమైన నేపథ్యం (Introduction)
సవరణ: 73వ రాజ్యాంగ సవరణ చట్టం, 1992
అమలు తేదీ: 1993, ఏప్రిల్ 24
విశేషం: ఏప్రిల్ 24ను "జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం"గా జరుపుకుంటారు.
2. రాజ్యాంగ చట్రం (Constitutional Framework)
ఆర్టికల్స్: 243 నుండి 243-O వరకు
మొత్తం ఆర్టికల్స్: 16
షెడ్యూల్: 11వ షెడ్యూల్
విధులు: ఇందులో 29 అధికారాలు/విధులు చేర్చారు.
3. మూడంచెల నిర్మాణం (Three-Tier Structure)
దిగువ స్థాయి: గ్రామ పంచాయతీ (గ్రామ స్థాయి)
మధ్య స్థాయి: మండల పరిషత్ / పంచాయతీ సమితి (బ్లాక్ స్థాయి)
(గమనిక: 20 లక్షల కంటే తక్కువ జనాభా ఉన్న రాష్ట్రాల్లో ఇది అవసరం లేదు)
ఉన్నత స్థాయి: జిల్లా పరిషత్ (జిల్లా స్థాయి)
4. ముఖ్య లక్షణాలు (Key Features)
గ్రామ సభ: వ్యవస్థకు పునాది (ఓటర్లందరూ సభ్యులే).
రిజర్వేషన్లు:
SC/ST లకు: జనాభా ప్రాతిపదికన.
మహిళలకు: కనీసం 1/3 వంతు (33%).
పదవీ కాలం: 5 సంవత్సరాలు.
(ఒకవేళ రద్దయితే, 6 నెలల్లోపు ఎన్నికలు జరపాలి).
ఎన్నికల నిర్వహణ: రాష్ట్ర ఎన్నికల సంఘం బాధ్యత వహిస్తుంది.

పార్ట్ IX-A: మున్సిపాలిటీలు – (74వ సవరణ, 1992)


ఆర్టికల్ 243P – నిర్వచనాలు (Definitions)
Clause-wise Explanation
Clause (a): "కమిటీ" ("Committee")
నిర్వచనం: ఇది జిల్లా ప్రణాళిక సంఘం (DPC) ను సూచిస్తుంది.
సంబంధిత ఆర్టికల్: దీని నిర్మాణం ఆర్టికల్ 243ZD లో ఉంది.
Clause (b): "మెట్రోపాలిటన్ ప్రాంతం" ("Metropolitan Area")
నిర్వచనం: జనాభా 10 లక్షల కంటే ఎక్కువ ఉండి, సామాజిక, ఆర్థిక, భౌగోళిక ఐక్యతతో నిరంతరమైన నగరీకరణ కలిగిన ప్రాంతం.
Clause (c): “మున్సిపాలిటీ” (“Municipality”)
నిర్వచనం: పట్టణ స్థానిక సంస్థలు (Urban Local Bodies), అంటే:
నగర్ పంచాయత్
మున్సిపల్ కౌన్సిల్ (మున్సిపాలిటీ)
మున్సిపల్ కార్పొరేషన్
వివరణ: వీటిని ఆర్టికల్ 243Q లో వివరించారు.
Clause (d): “పంచాయత్” (“Panchayat”)
నిర్వచనం: ఆర్టికల్ 243(d) లో ఉన్న అదే అర్థం (గ్రామీణ స్థానిక సంస్థ).
Clause (e): “జనాభా” (“Population”)
నిర్వచనం: చివరగా నిర్వహించిన భారత జనాభా గణన (Census of India) లో చూపిన అధికారిక జనాభా.
కేసులు
State of Maharashtra v. Jalgaon Municipal Corporation (2003, SC):
తీర్పు: మున్సిపాలిటీ నిర్వచనం విస్తృతంగా అర్థం చేసుకోవాలి; జనాభా ఆధారంగా చిన్న మున్సిపాలిటీలను మున్సిపల్ కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ చేయడం చెల్లుబాటు అవుతుంది.
Greater Hyderabad Municipal Corporation Case (AP HC, 2007):
తీర్పు: 243P(b) లోని "మెట్రోపాలిటన్ ప్రాంతం" నిర్వచనాన్ని అనుసరించి, పెద్ద నగర ప్రాంతాలను ఒకే సంస్థగా ఏర్పరచడం రాజ్యాంగబద్ధం.

Part IX-B – సహకార సంఘాలు (Co-operative Societies)



Part 10- షెడ్యూల్డ్ మరియు గిరిజన ప్రాంతాలకు పరిపాలన


Article 244 (అధికరణ 244) - Scheduled Areas & Tribal Areas పరిపాలన
Article 244(1): 5వ షెడ్యూల్ నిబంధనలు
వర్తింపు:
Scheduled Areas & Scheduled Tribes (STs) ఉన్న రాష్ట్రాలకు.
(అస్సాం, మేఘాలయ, త్రిపుర, మిజోరం మినహా).
వివరణ:
భారతదేశంలోని అత్యంత వెనుకబడిన గిరిజన ప్రాంతాల పరిపాలన కోసం ప్రత్యేక నిబంధనలు.
5వ షెడ్యూల్ ముఖ్యాంశాలు:
Tribes Advisory Council (TAC): గిరిజన సంక్షేమంపై సలహా ఇవ్వడానికి ఏర్పాటు.
గవర్నర్‌కు ప్రత్యేక అధికారాలు:
పార్లమెంట్ లేదా రాష్ట్ర శాసనసభ చేసిన చట్టాలను ఈ ప్రాంతాలలో అమలు చేయకుండా నిలిపివేయవచ్చు.
లేదా మార్పులతో అమలు చేయవచ్చు.
రాష్ట్రపతికి తుది అధికారం: Scheduled Areaలను ప్రకటించడం, వాటి పరిధిని పెంచడం/తగ్గించడం.
Article 244(2): 6వ షెడ్యూల్ నిబంధనలు
వర్తింపు:
అస్సాం, మేఘాలయ, త్రిపుర, మిజోరం రాష్ట్రాలలోని గిరిజన ప్రాంతాలు. — (ATM-M - ట్రిక్).
వివరణ: — ఈ రాష్ట్రాల్లోని గిరిజనులకు ఎక్కువ స్వయం పాలన కల్పించడానికి ప్రత్యేక ఏర్పాటు.
6వ షెడ్యూల్ ముఖ్యాంశాలు:
Autonomous District Councils (ADC): జిల్లా స్థాయిలో స్వయంప్రతిపత్తి సంస్థలు.
Autonomous Regional Councils: ప్రాంతీయ స్థాయిలో స్వయంప్రతిపత్తి సంస్థలు.
అధికారాలు:
భూమి, అటవీ, సంప్రదాయాలు, వివాహం, వారసత్వం వంటి అంశాలపై చట్టాలు చేయగల అధికారం.
చిన్న కేసులు విచారించడానికి న్యాయ అధికారాలు కూడా ఉంటాయి.
కేసులు:
Samatha vs State of Andhra Pradesh (1997)
తీర్పు: Scheduled Areas లో గిరిజనేతరులకు ప్రభుత్వ భూమి లేదా గిరిజనుల భూమి బదిలీ చేయడం చెల్లదు (రాజ్యాంగ విరుద్ధం).
ప్రాముఖ్యత: గిరిజన హక్కులను, 5వ షెడ్యూల్ ఆత్మను బలోపేతం చేసిన చారిత్రక తీర్పు.
Bhuria Committee (1995):
ప్రాముఖ్యత: గిరిజన స్వయం పాలనపై కీలక సిఫార్సులు చేసింది. దీని ఆధారంగానే PESA Act, 1996 (Panchayats Extension to Scheduled Areas Act) అమలులోకి వచ్చింది.

XVవ భాగం, "ఎన్నికలు" (ఆర్టికల్స్ 324–329)


భారతదేశంలో ఎన్నికల వ్యవస్థ పరిణామం (1773 – ప్రస్తుతం)
ఆరంభ దశ (1773–1861): ప్రత్యక్ష ఎన్నికలు లేని పాలన
1773 – Regulating Act, 1773
ప్రధానాంశం: బ్రిటిష్ పార్లమెంట్ నియంత్రణ ప్రారంభం.
ఎన్నికల స్థితి: ప్రజాప్రతినిధి వ్యవస్థ లేదు; ఎన్నికల భావన ఇంకా ఆరంభం కాలేదు.
1861 – Indian Councils Act, 1861
ప్రధానాంశం: ఎన్నికల వ్యవస్థకు తొలి అడుగు.
ఎన్నికల స్థితి: Legislative Councils లో కొన్ని నామినేటెడ్ (నామకరణం చేయబడిన) సభ్యులు; ఎన్నికలు లేవు.
తొలి ఎన్నికల సూత్రాలు (1892–1919): పరోక్ష మరియు మత ఆధారిత విధానం
1892 – Indian Councils Act, 1892
ప్రధానాంశం: అప్రత్యక్ష (Indirect) ఎన్నికల ఆరంభం
ఎన్నికల స్థితి: Universities, Municipalities ద్వారా సభ్యుల సిఫార్సు/ఎంపిక; Electorate (ఓటర్ల సంఖ్య) చాలా పరిమితం.
1909 – Indian Councils Act (Morley–Minto Reforms)
ఎన్నికల వ్యవస్థలో పెద్ద మార్పు.
ఎన్నికల స్థితి:
డైరెక్ట్ ఎన్నికలు (Direct elections) ప్రారంభం.
Separate Electorates (ప్రత్యేక నియోజకవర్గాలు) - ముస్లింలకు (మత ఆధారిత విభజనకు బీజం).
1919 – Government of India Act, 1919
ప్రధానాంశం: Diarchy (ద్వంద్వ పాలన) ప్రవేశం.
ఎన్నికల స్థితి: Electorate కొద్దిగా విస్తరణ; Property (ఆస్తి), Tax (పన్ను) అర్హతలు కొనసాగాయి (ప్రజాస్వామ్యం ఇంకా పరిమితం).
స్వతంత్రానికి పునాది (1935–1947): ఫ్రాంచైజ్ విస్తరణ
1935 – Government of India Act, 1935
ప్రధానాంశం: భారత ఎన్నికల వ్యవస్థకు పునాది; Provincial Autonomy (ప్రాంతీయ స్వయంప్రతిపత్తి).
ఎన్నికల స్థితి: Franchise (ఓటు హక్కు) విస్తరణ (~14% ప్రజలకు); 1937 ఎన్నికలు ముఖ్య మైలురాయి.
1947 – Indian Independence Act
ప్రధానాంశం: బ్రిటిష్ నియంత్రణ ముగింపు; Constituent Assembly (రాజ్యాంగ సభ) సార్వభౌమ సంస్థగా మార్పు.
ఎన్నికల స్థితి: ప్రజా సార్వభౌమత్వం (Popular Sovereignty) ప్రారంభం.

PART XVI – కొన్ని వర్గాలకు ప్రత్యేక నిబంధనలు


ఆర్టికల్ 330,331
ఆర్టికల్ 330: లోక్‌సభలో SC/STలకు రిజర్వేషన్
ప్రధాన ఉద్దేశ్యం: సానుకూల వివక్ష (Protective Discrimination) ద్వారా సామాజిక న్యాయం.
క్లాజ్ 330(1): లోక్‌సభలో SC మరియు STలకు సీట్ల రిజర్వేషన్ తప్పనిసరి.
క్లాజ్ 330(2): జనాభా నిష్పత్తి సిద్ధాంతం
రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతంలోని SC/ST జనాభా శాతానికి అనుగుణంగా సీట్లు కేటాయించాలి.
క్లాజ్ 330(3): నియోజకవర్గాల నిర్ణయం
నిర్ణయించేది: డీలిమిటేషన్ కమిషన్ (నియోజకవర్గాల పునర్విభజన కమిషన్).
ఆధారం: డీలిమిటేషన్ చట్టం (ఎలక్షన్ కమిషన్ కాదు).
క్లాజ్ 330(4): ST సీట్లు ఆ తెగలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లోనే కేటాయించాలి.
కాలపరిమితి - రాజ్యాంగ సవరణలు (SC/STల కోసం)
ప్రారంభం: మొదట 10 ఏళ్లకే ఉద్దేశించబడింది.
ముఖ్యమైన పొడిగింపులు: 8, 23, 45, 62, 79, 95 సవరణల ద్వారా పదేళ్ల చొప్పున పొడిగించారు.
ప్రస్తుత స్థితి (104వ సవరణ - 2019): రిజర్వేషన్ గడువును 25 జనవరి 2030 వరకు పొడిగించారు.
కేసులు
N.P. పొన్నుస్వామి Vs రిటర్నింగ్ ఆఫీసర్ (1952): రిజర్వేషన్ ఎన్నికల ప్రక్రియలో భాగం, కోర్టుల జోక్యం పరిమితం.
కుల్దీప్ నాయర్ Vs UOI (2006): రిజర్వేషన్ సమానత్వానికి వ్యతిరేకం కాదు, సామాజిక న్యాయానికి సాధనం.
ఆర్టికల్ 331: ఆంగ్లో-ఇండియన్ల ప్రాతినిధ్యం
అసలు నిబంధన ప్రకారం, లోక్‌సభలో ఆంగ్లో-ఇండియన్లకు తగిన ప్రాతినిధ్యం లేదని రాష్ట్రపతి భావిస్తే గరిష్టంగా ఇద్దరు సభ్యులను నామినేట్ చేసే అధికారం ఉండేది.
104వ రాజ్యాంగ సవరణ చట్టం, 2019 ద్వారా ఈ నిబంధనను రద్దు చేయడంతో, జనాభా తగ్గినందున ఇక లోక్‌సభలో ఆంగ్లో-ఇండియన్ నామినేషన్ పూర్తిగా నిలిచిపోయింది.

PART XVII: అధికార భాష (Official Language)
అధ్యాయం I: యూనియన్ యొక్క భాష



PART XVII: అధికార భాష (Official Language)
అధ్యాయం II: ప్రాంతీయ భాషలు



భాషా మైనారిటీల ప్రత్యేక రక్షణ


ఆర్టికల్ 347 – భాషా మైనారిటీల ప్రత్యేక రక్షణ
అదనపు అధికార భాషా గుర్తింపు ప్రక్రియ
ప్రధాన నిబంధన
లక్ష్యం: రాష్ట్రంలోని ఒక వర్గం ప్రజలు మాట్లాడే భాషకు అధికారిక హోదా కల్పించడం.
నిర్ణయాధికారం: కేవలం భారత రాష్ట్రపతికి మాత్రమే ఉంటుంది.
ప్రాతిపదిక (Criteria):
రాష్ట్ర జనాభాలో గణనీయమైన భాగం (Substantial proportion) ఆ భాషను మాట్లాడాలి.
ఆ భాషను అధికారికంగా గుర్తించాలని వారు డిమాండ్ చేయాలి.
అమలు విధానం
రాష్ట్రపతి సంతృప్తి (Presidential Satisfaction): జనాభా ప్రాముఖ్యతపై రాష్ట్రపతి సంతృప్తి చెందితే ఆదేశాలు జారీ చేస్తారు.
గుర్తింపు పరిధి:
మొత్తం రాష్ట్రానికి: ఆ భాషను రాష్ట్రమంతటా అధికార భాషగా గుర్తించవచ్చు.
రాష్ట్రంలోని కొంత భాగానికి: కేవలం ఆ భాషా ప్రజలు ఉన్న ప్రాంతానికే పరిమితం చేయవచ్చు.
ప్రత్యేకత: ఆర్టికల్ 345 ప్రకారం రాష్ట్ర శాసనసభ చట్టం చేయకపోయినా, రాష్ట్రపతి నేరుగా ఈ ఆదేశం ఇవ్వవచ్చు.
3. పరీక్షా దృక్పథం - కీలక పదాలు
Substantial Proportion: గణనీయమైన జనాభా (నిర్దిష్ట శాతం రాజ్యాంగంలో లేదు, ఇది రాష్ట్రపతి నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది).
Direct Order: రాష్ట్రపతి నేరుగా ఇచ్చే ఆదేశం.
Exceptional Power: ఇది ఒక అసాధారణ అధికారం, రాష్ట్ర ప్రభుత్వ భాషా ఏకఛత్రాధిపత్యాన్ని నియంత్రిస్తుంది.
తీర్పులు:
Jagdev Singh Sidhanti Case: భాషా గుర్తింపులో రాష్ట్రపతి నిర్ణయమే తుది నిర్ణయం.
D.A.V. College Case: మైనారిటీ భాషా హక్కులను కాపాడటంలో ఆర్టికల్ 347 సమతుల్యతను పాటిస్తుంది.

PART XVII: అధికార భాష (Official Language)
అధ్యాయం III: సుప్రీంకోర్టు, హైకోర్టుల భాష



PART XVII: అధికార భాష (Official Language)
అధ్యాయం IV: ప్రత్యేక ఆదేశాలు



PART XVIII: అత్యవసర నిబంధనలు (Emergency Provisions)



PART XIX: వివిధ అంశాలు (Miscellaneous)



📘 పార్ట్ XXI: తాత్కాలిక, పరివర్తన మరియు ప్రత్యేక నిబంధనలు (Temporary, Transitional & Special Provisions)



చేర్చింది. ఇది సహకార సంఘాల నిర్వహణకు సంబంధించిన నిబంధనలను నిర్దేశించింది.

- **సమస్య:** రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్, రాష్ట్ర జాబితా (State List) లోని **ఎంట్రీ 32** ప్రకారం "సహకార సంఘాలు" అనేది రాష్ట్ర అంశం. రాష్ట్రాల అధికారాలను మార్చే సవరణ చేసినప్పుడు, ఆర్టికల్ 368(2) ప్రకారం కనీసం సగం రాష్ట్రాల అసెంబ్లీల ఆమోదం (Ratification) అవసరం. కానీ కేంద్రం రాష్ట్రాల ఆమోదం లేకుండానే ఈ సవరణ చేసింది.
- **సుప్రీంకోర్టు తీర్పు (జస్టిస్ రోహింటన్ నారిమన్ నేతృత్వంలో):**
  - **రాజ్యాంగ విరుద్ధం:** రాష్ట్రాల ఆమోదం తీసుకోలేదు కాబట్టి, రాష్ట్ర పరిధిలోని సహకార సంఘాలకు Part 9B నిబంధనలు వర్తించవు. ఈ మేరకు 97వ సవరణను కోర్టు కొట్టివేసింది (Struck down).
  - **పాక్షిక చెల్లుబాటు (Doctrine of Severability):** అయితే, ఈ తీర్పు కేవలం ఒకే రాష్ట్రంలో పనిచేసే సహకార సంఘాలకు మాత్రమే వర్తిస్తుంది. **"మల్టీ-స్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీల" (Multi-State Co-operative Societies)** విషయం కేంద్ర పరిధిలో ఉంటుంది కాబట్టి, వాటి వరకు Part 9B **చెల్లుబాటు అవుతుంది** అని స్పష్టం చేసింది.
  - **ఫెడరలిజం:** సహకార సంఘాల విషయంలో రాష్ట్రాల అధికారమే ఫైనల్ అని, సమాఖ్య స్ఫూర్తిని (Federal Principles) కాపాడాలని కోర్టు పేర్కొంది.

సారాంశం:

అంశం	ప్రస్తుత స్థితి	కారణం
లోకల్ కో-ఆపరేటివ్స్	Part 9B వర్తించదు	ఇది రాష్ట్ర జాబితాలోని అంశం. సవరణకు రాష్ట్రాల ఆమోదం తీసుకోలేదు.
మల్టీ-స్టేట్ కో-ఆపరేటివ్స్	Part 9B వర్తిస్తుంది	ఇవి కేంద్ర పరిధిలోకి వస్తాయి కాబట్టి పార్లమెంటుకు అధికారం ఉంది.
ఆర్టికల్ 19(1)(c)	చెల్లుతుంది	సహకార సంఘాలను ఏర్పాటు చేసుకునేది "ప్రాథమిక హక్కు"గానే కొనసాగుతుంది.
ఆర్టికల్ 43B (DPSP)	చెల్లుతుంది	సహకార సంఘాలను ప్రోత్సహించడం ప్రభుత్వ బాధ్యత.

Part 10 (షెడ్యూల్డ్ మరియు గిరిజన ప్రాంతాలు Article 244 & 244A).

ఈ భాగం **5వ షెడ్యూల్** (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా వంటి 10 రాష్ట్రాలు) మరియు **6వ షెడ్యూల్** (అస్సాం, మేఘాలయ, త్రిపుర, మిజోరాం) పరిపాలన గురించి వివరిస్తుంది.

For Any Assistance what's app 8074932776
To order Books visit: https://targetgroups123.in

12 షెడ్యూల్స్ (Schedules) వాటి సుప్రీంకోర్టు తీర్పులు (Judgments)

షెడ్యూల్స్ అనేవి రాజ్యాంగంలోని ఆర్టికల్స్‌ను వివరించే అనుబంధ జాబితాలు. వీటిలో ముఖ్యంగా **7వ, 9వ మరియు 10వ షెడ్యూల్స్‌పై** ప్రతి సంవత్సరం ప్రశ్నలు వస్తాయి.

1వ షెడ్యూల్: రాష్ట్రాలు & కేంద్ర పాలిత ప్రాంతాలు (Territories)

- **విషయం:** రాష్ట్రాల పేర్లు, వాటి సరిహద్దులు.
- **ముఖ్యమైన కేసు:**
  - **బేరుబారి యూనియన్ కేసు (1960):** భారత భూభాగాన్ని (1వ షెడ్యూల్ లో ఉన్న ప్రాంతాన్ని) విదేశాలకు ఇవ్వాలంటే కేవలం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ సరిపోదు, రాజ్యాంగ సవరణ తప్పనిసరి.

2వ షెడ్యూల్: జీతభత్యాలు (Emoluments)

- **విషయం:** రాష్ట్రపతి, గవర్నర్లు, స్పీకర్లు, జడ్జిలు, కాగ్ (CAG) జీతభత్యాలు.
- *(దీనిపై పెద్దగా కేసులు లేవు, ఇది పార్లమెంటు నిర్ణయిస్తుంది).*

3వ షెడ్యూల్: ప్రమాణస్వీకారాలు (Oaths & Affirmations)

- **విషయం:** మంత్రులు, ఎంపీలు, జడ్జిలు చేసే ప్రమాణస్వీకార నమూనాలు.
- **గమనిక:** రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, గవర్నర్ ప్రమాణస్వీకారాలు ఇందులో ఉండవు (వాటికి వేరే ఆర్టికల్స్ ఉన్నాయి).

4వ షెడ్యూల్: రాజ్యసభ సీట్ల కేటాయింపు (Allocation of Seats in Rajya Sabha)

- **విషయం:** ఏ రాష్ట్రానికి ఎన్ని రాజ్యసభ సీట్లు ఉండాలి.
- **ముఖ్యమైన కేసు:**
  - **కుల్దీప్ నయ్యర్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా (2006):** రాజ్యసభకు పోటీ చేసే వ్యక్తి ఆ రాష్ట్రంలోనే **నివాసం (Domicile)** ఉండాలన్న నిబంధనను 2003లో తొలగించారు. దీనిని సుప్రీంకోర్టు సమర్థించింది. రాజ్యసభ ఎంపీ దేశంలో ఎక్కడి నుండైనా పోటీ చేయవచ్చు.

5వ షెడ్యూల్: షెడ్యూల్డ్ ప్రాంతాల పాలన (Scheduled Areas)

For Any Assistance what's app 8074932776
To order Books visit: https://targetgroups123.in

28. **విషయం:** 10 రాష్ట్రాల్లోని గిరిజన ప్రాంతాల (అస్సాం, మేఘాలయ, త్రిపుర, మిజోరాం కాకుండా) పరిపాలన.

29. **ముఖ్యమైన కేసులు:**
    - **సమతా కేసు (1997):** 5వ షెడ్యూల్ ప్రాంతాల్లో ప్రైవేట్ కంపెనీలకు గిరిజన భూమిని లీజుకు ఇవ్వకూడదు.
    - **చెబ్రోలు లీలా ప్రసాద్ (2020):** షెడ్యూల్డ్ ఏరియాలో టీచర్ పోస్టులకు 100% రిజర్వేషన్లు చెల్లవు.

6వ షెడ్యూల్: ఈశాన్య గిరిజన ప్రాంతాలు (Tribal Areas - ATM2)

- **విషయం:** అస్సాం, త్రిపుర, మేఘాలయ, మిజోరాం రాష్ట్రాల్లోని స్వయంప్రతిపత్తి జిల్లాల (ADCs) పాలన.
- **ముఖ్యమైన కేసు:**
    - **పు మైల్లై హ్లిచ్హో (Pu Myllai Hlychho) కేసు (2005):** 6వ షెడ్యూల్ గవర్నర్ అధికారాలకు సంబంధించినది. గవర్నర్ మంత్రిమండలి సలహా మేరకే నడుచుకోవాలి.

7వ షెడ్యూల్: అధికారాల విభజన (Division of Powers)

- **విషయం:** కేంద్ర జాబితా (Union List), రాష్ట్ర జాబితా (State List), ఉమ్మడి జాబితా (Concurrent List).
- **ముఖ్యమైన కేసులు:**
    - **ఎం.ఎ.డి.ఎ (MADA) Vs SAIL (2024):** రాష్ట్ర జాబితాలోని ఎంట్రీ-50 ప్రకారం గనులపై పన్ను వేసే అధికారం రాష్ట్రాలకే ఉంది. కేంద్రం తీసుకునే రాయల్టీ పన్ను కాదు.
    - **యూనియన్ ఆఫ్ ఇండియా Vs హెచ్.ఎస్. ధిల్లాన్ (1972):** ఏదైనా అంశం ఏ జాబితాలోనూ లేకపోతే (Residuary Power), దానిపై చట్టం చేసే అధికారం పార్లమెంటుకు మాత్రమే ఉంటుంది (సంపద పన్ను కేసు).

8వ షెడ్యూల్: అధికారిక భాషలు (Languages)

- **విషయం:** రాజ్యాంగం గుర్తించిన 22 భాషలు.
- *(ఒరిజినల్ గా 14 ఉండేవి, తర్వాత 21వ, 71వ, 92వ సవరణల ద్వారా మిగతావి చేర్చారు).*

9వ షెడ్యూల్: భూ సంస్కరణలు & రక్షణ (Land Reforms)

For Any Assistance what's app 8074932776
To order Books visit: https://targetgroups123.in

- **విషయం:** జమిందారీ వ్యవస్థ రద్దు చట్టాలు. ఇందులో పెట్టిన చట్టాలను కోర్టులో ప్రశ్నించకూడదు (అని 1వ సవరణలో పెట్టారు).
- **అత్యంత ముఖ్యమైన కేసు:**
  - **ఐ.ఆర్. కోయెల్హో (I.R. Coelho) Vs తమిళనాడు రాష్ట్రం (2007):**
    - 9వ షెడ్యూల్ కు **"బ్లాంకెట్ ఇమ్యూనిటీ" (సంపూర్ణ రక్షణ)** లేదు.
    - **ఏప్రిల్ 24, 1973** (కేశవానంద భారతి తీర్పు) తర్వాత 9వ షెడ్యూల్ లో చేర్చిన ఏ చట్టమైనా సరే.. అది ప్రాథమిక హక్కులను లేదా మౌలిక స్వరూపాన్ని ఉల్లంఘిస్తే, కోర్టు దానిని రద్దు చేస్తుంది.

10వ షెడ్యూల్: పార్టీ ఫిరాయింపుల చట్టం (Anti-Defection Law)

- **విషయం:** 52వ సవరణ (1985) ద్వారా చేర్చారు. పార్టీ మారిన ఎమ్మెల్యే/ఎంపీల అనర్హత గురించి చెబుతుంది.
- **ముఖ్యమైన కేసులు (Must Read):**
  - **కిహోటో హోలోహాన్ (Kihoto Hollohan) కేసు (1992):**
    - స్పీకర్ తీసుకునే నిర్ణయం అంతిమం కాదు. అది **న్యాయ సమీక్షకు (Judicial Review)** లోబడి ఉంటుంది.
    - అయితే, స్పీకర్ నిర్ణయం తీసుకునే వరకు కోర్టులు జోక్యం చేసుకోకూడదు.
  - **సుభాష్ దేశాయ్ Vs ప్రిన్సిపల్ సెక్రటరీ (2023) - (శివసేన కేసు):**
    - విప్ (Whip) ను నియమించే అధికారం "రాజకీయ పార్టీ"కి (Political Party) ఉంటుంది తప్ప, అసెంబ్లీలో ఉన్న "లెజిస్లేచర్ పార్టీ"కి (Legislature Party) కాదు.
    - గవర్నర్ బలపరీక్షకు పిలవడం సరికాదని చెప్పింది (కానీ ఉద్ధవ్ థాకరే రాజీనామా చేశారు కాబట్టి ప్రభుత్వాన్ని పునరుద్ధరించలేము అంది).

11వ షెడ్యూల్: పంచాయతీలు (Panchayats)

- **విషయం:** 73వ సవరణ ద్వారా చేర్చారు. పంచాయతీలకు సంబంధించిన 29 అంశాలు.
- **కేసు:** *కిషన్ సింగ్ తోమర్ (2006)* - ఎన్నికలు సకాలంలో జరపాలి.

12వ షెడ్యూల్: మున్సిపాలిటీలు (Municipalities)

- **విషయం:** 74వ సవరణ ద్వారా చేర్చారు. మున్సిపాలిటీలకు సంబంధించిన 18 అంశాలు.

For Any Assistance what's app 8074932776
To order Books visit: https://targetgroups123.in

Target groups 123

Quick Revision Table (Most Imp for Prelims):

షెడ్యూల్	అంశం	ల్యాండ్‌మార్క్ కేసు	కీ పాయింట్
Sch 4	Rajya Sabha	**కుల్దీప్ నయ్యర్ (2006)**	డొమిసైల్ (నివాసం) అవసరం లేదు.
Sch 5	Tribal Areas	**సమతా కేసు (1997)**	ప్రైవేట్ మైనింగ్ నిషిద్ధం.
Sch 7	Lists	MADA vs SAIL (2024)	గనుల పన్ను అధికారం రాష్ట్రాలదే.
Sch 9	Validation	I.R. Coelho (2007)	1973 తర్వాత చేర్చిన చట్టాలకు న్యాయ సమీక్ష ఉంటుంది.
Sch 10	Defection	**కిహోటో హోలోహాన్ (1992)**	స్పీకర్ నిర్ణయాన్ని కోర్టులో సవాలు చేయవచ్చు.

Mains Tip:

"Anti-Defection Law Reforms" గురించి రాసేటప్పుడు..

*"ప్రస్తుతం 10వ షెడ్యూల్ లో స్పీకర్ పాత్ర వివాదాస్పదంగా మారుతోంది. **కిహోటో హోలోహాన్ కేసులో** సుప్రీంకోర్టు చెప్పినట్లుగా, స్పీకర్ ఒక ట్రిబ్యునల్ లా వ్యవహరించాలి. కానీ రాజకీయ పక్షపాతం వల్ల అది జరగడం లేదు. కాబట్టి అనర్హత నిర్ణయాధికారాన్ని రాష్ట్రపతికి/గవర్నర్ కు (ఎన్నికల సంఘం సలహాతో) ఇవ్వాలని **దినేష్ గోస్వామి కమిటీ** సిఫార్సు చేసింది"* అని రాయడం మంచిది.

Target groups

పార్ట్ వారి రాజ్యాంగ సవరణలు

భారత రాజ్యాంగ పీఠిక (Preamble).

పీఠిక విషయంలో గుర్తుంచుకోవాల్సిన అతి ముఖ్యమైన విషయం: **పీఠికను ఇప్పటి వరకు కేవలం ఒక్కసారి మాత్రమే సవరించారు.**

42వ రాజ్యాంగ సవరణ చట్టం, 1976 (The 42nd Constitutional Amendment Act, 1976)

ఇది భారత రాజ్యాంగ చరిత్రలో అత్యంత వివాదాస్పదమైన మరియు పెద్ద సవరణ (Mini Constitution). దీని ద్వారానే పీఠికలో మార్పులు చేశారు.

1. చేర్చిన కొత్త పదాలు (New Words Added):

ఈ సవరణ ద్వారా పీఠికలో మూడు కొత్త పదాలను చేర్చారు:

- **సామ్యవాద (Socialist)**
- **లౌకిక (Secular)**
- **సమగ్రత (Integrity)**

2. మార్పు జరిగిన ప్రదేశం (Where changes occurred):

- **మొదట:** "సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర" (Sovereign, Democratic, Republic) అని ఉండేది.
- **సవరణ తర్వాత:** దీనిని **"సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర"** (Sovereign, Socialist, Secular, Democratic, Republic) గా మార్చారు.
- **మొదట:** "దేశ ఐక్యత" (Unity of the Nation) అని ఉండేది.
- **సవరణ తర్వాత:** దీనిని **"దేశ ఐక్యత మరియు సమగ్రత"** (Unity and Integrity of the Nation) గా మార్చారు.

3. సవరణకు నేపథ్యం (Background):

- అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ హయాంలో, **స్వరణ్ సింగ్ కమిటీ (Swaran Singh Committee)** సిఫార్సుల మేరకు ఈ సవరణ చేశారు.
- రాజ్యాంగంలో అంతర్లీనంగా ఉన్న ఈ భావాలను (Implicit concepts), స్పష్టంగా (Explicit)

For Any Assistance what's app 8074932776

To join our whatsapp & telegram group:

https://targetgroups123.bio.link

చెప్పడమే దీని ఉద్దేశమని ప్రభుత్వం చెప్పింది.

4. న్యాయబద్ధత (Validity):

- **కేశవానంద భారతి కేసు (1973):** సుప్రీంకోర్టు ఈ కేసులో "పీఠిక రాజ్యాంగంలో అంతర్భాగమే, దానిని సవరించవచ్చు" అని తీర్పు చెప్పిన తర్వాతే 1976లో ఈ సవరణ చేయడం సాధ్యపడింది.
- **మినర్వా మిల్స్ కేసు (1980):** పీఠికలో చేర్చిన ఈ పదాలు (సోషలిస్ట్, సెక్యులర్) రాజ్యాంగ మౌలిక స్వరూపానికి భంగం కలిగించలేదు, కాబట్టి ఈ సవరణ చెల్లుబాటు అవుతుందని కోర్టు స్పష్టం చేసింది.
- **ఎస్.ఆర్. బొమ్మై కేసు (1994):** 'లౌకికవాదం' (Secularism) అనేది రాజ్యాంగ మౌలిక లక్షణం అని సుప్రీంకోర్టు పునరుద్ఘాటించింది.

Part 1 (యూనియన్ మరియు దాని భూభాగం - Articles 1 to 4).

సాధారణంగా ఆర్టికల్ 3 ప్రకారం కొత్త రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడానికి లేదా సరిహద్దులు మార్చడానికి రాజ్యాంగ సవరణ (Article 368 కింద) అవసరం లేదు. కేవలం పార్లమెంటు సాధారణ మెజారిటీతో చట్టం చేస్తే సరిపోతుంది (ఉదా: తెలంగాణ ఏర్పాటు).

కానీ, **విదేశీ భూభాగాలను భారత్‌లో కలుపుకున్నప్పుడు** లేదా **భారత భూభాగాన్ని వేరే దేశానికి ఇచ్చినప్పుడు** కచ్చితంగా రాజ్యాంగ సవరణ చేయాలి. అలాంటి ముఖ్యమైన సవరణలు ఇవి:

1. 7వ రాజ్యాంగ సవరణ చట్టం, 1956 (7th Amendment Act)- *(రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ)*

ఇది Part 1లో అతిపెద్ద మార్పు.

- **మార్పు:** అంతకుముందు రాష్ట్రాలను Part A, B, C, D అని నాలుగు రకాలుగా విభజించేవారు. ఈ సవరణ ద్వారా ఆ వర్గీకరణను రద్దు చేశారు.
- **ఫలితం:** భాషా ప్రాతిపదికన **14 రాష్ట్రాలు మరియు 6 కేంద్ర పాలిత ప్రాంతాలను** (Union Territories) ఏర్పాటు చేశారు.
- **నేపథ్యం:** ఫజల్ అలీ కమిషన్ (రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమిషన్) సిఫార్సుల మేరకు ఈ సవరణ చేశారు.

2. 9వ రాజ్యాంగ సవరణ చట్టం, 1960 (9th Amendment Act)- *(భూభాగం బదిలీ - Berubari Case)*

- **మార్పు:** పశ్చిమ బెంగాల్ లోని **'బేరుబారి' (Berubari Union No. 12)** అనే ప్రాంతాన్ని పాకిస్థాన్ (తూర్పు పాకిస్థాన్/ప్రస్తుత బంగ్లాదేశ్) కు బదిలీ చేయడానికి ఈ సవరణ చేశారు.
- **కారణం:** సుప్రీంకోర్టు (In Re: Berubari Union Case) తీర్పు ప్రకారం, భారత భూభాగాన్ని విదేశాలకు ఇవ్వాలంటే ఆర్టికల్ 3 సరిపోదు, కచ్చితంగా ఆర్టికల్ 368 కింద సవరణ చేయాల్సిందే.

3. 10వ రాజ్యాంగ సవరణ చట్టం, 1961- *(దాద్రా & నగర్ హవేలి)*

- **మార్పు:** పోర్చుగీసు వారి నుండి విముక్తి పొందిన **దాద్రా మరియు నగర్ హవేలి (Dadra and Nagar Haveli)** ని భారత యూనియన్ లో ఒక కేంద్ర పాలిత ప్రాంతంగా (UT) చేర్చారు.

4. 12వ రాజ్యాంగ సవరణ చట్టం, 1962- *(గోవా, డయ్యూ, డామన్)*

- **మార్పు:** పోర్చుగీసు వారి నుండి పోలీస్ చర్య (Operation Vijay) ద్వారా స్వాధీనం చేసుకున్న **గోవా, డయ్యూ మరియు డామన్ (Goa, Daman and Diu)** లను భారత యూనియన్ లో చేర్చారు.

5. 14వ రాజ్యాంగ సవరణ చట్టం, 1962 - *(పుదుచ్చేరి)*

- **మార్పు:** ఫ్రెంచ్ వారి పాలనలో ఉన్న **పుదుచ్చేరి (Puducherry), కారైకల్, మాహే, యానాం** ప్రాంతాలను భారత్‌లో విలీనం చేసి కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చారు.

6. 35వ & 36వ రాజ్యాంగ సవరణలు (1974-75)- *(సిక్కిం విలీనం - Most Important)*

- **35వ సవరణ (1974):** సిక్కింకు **"అసోసియేట్ స్టేట్" (Associate State)** హోదా ఇచ్చారు (ఇది భారత రాజ్యాంగంలో కొత్త ప్రయోగం). దీనికోసం 10వ షెడ్యూల్ ను కొత్తగా చేర్చారు.
- **36వ సవరణ (1975):** సిక్కిం ప్రజల కోరిక మేరకు, అసోసియేట్ హోదాను రద్దు చేసి సిక్కింను భారత్‌లో **"పూర్తి స్థాయి రాష్ట్రం" (Full State)** గా మార్చారు. (దీంతో పాత 10వ షెడ్యూల్ రద్దయింది).

7. 100వ రాజ్యాంగ సవరణ చట్టం, 2015- *(బంగ్లాదేశ్ భూ సరిహద్దు ఒప్పందం)*

- **మార్పు:** భారత్ మరియు బంగ్లాదేశ్ మధ్య ఉన్న **162 ఎన్‌క్లేవ్‌లను (Enclaves - చిన్న భూభాగాలు)** పరస్పరం మార్చుకున్నారు.
- **వివరాలు:** భారత్ 111 ఎన్‌క్లేవ్‌లను బంగ్లాదేశ్ కు ఇచ్చింది. బంగ్లాదేశ్ 51 ఎన్‌క్లేవ్‌లను భారత్ కు ఇచ్చింది. దీనివల్ల అస్సాం, పశ్చిమ బెంగాల్, మేఘాలయ, త్రిపుర రాష్ట్రాల సరిహద్దుల్లో మార్పులు జరిగాయి (1వ షెడ్యూల్ సవరణ).

For Any Assistance what's app 8074932776

To join our whatsapp & telegram group:

https://targetgroups123.bio.link

ఒత్తిడి సమూహాలు (Pressure Groups)

1. పరిచయం (Introduction)

- **నిర్వచనం:** ఉమ్మడి ప్రయోజనాలను ప్రోత్సహించడానికి మరియు రక్షించుకోవడానికి చురుకుగా వ్యవస్థీకరించబడిన వ్యక్తుల సమూహాన్ని 'ఒత్తిడి సమూహం' అంటారు.
- ప్రభుత్వ విధానాలలో మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాయి కాబట్టి వీటిని ఈ పేరుతో పిలుస్తారు.
- ఇవి ప్రభుత్వం మరియు ప్రజల మధ్య వారధిగా (Liaison) పనిచేస్తాయి.
- వీటిని 'ప్రయోజన వర్గాలు' (Interest Groups) లేదా 'వెస్టెడ్ గ్రూప్స్' అని కూడా అంటారు.
- **రాజకీయ పార్టీలకు భిన్నం:** ఇవి ఎన్నికల్లో పోటీ చేయవు మరియు రాజకీయ అధికారాన్ని చేజిక్కించుకోవడానికి ప్రయత్నించవు. కేవలం తమ సభ్యుల ప్రయోజనాల కోసం ప్రభుత్వాన్ని ప్రభావితం చేస్తాయి.

2. ఉపయోగించే పద్ధతులు (Techniques Used)

ఒత్తిడి సమూహాలు తమ లక్ష్యాలను సాధించుకోవడానికి ప్రధానంగా మూడు పద్ధతులను ఉపయోగిస్తాయి:

1. **ఎన్నికల ప్రచారం (Electioneering):** తమ ప్రయోజనాలకు అనుకూలంగా ఉండే వ్యక్తులను ప్రభుత్వ పదవులలో ఉంచడానికి ప్రయత్నించడం.
2. **లాబీయింగ్ (Lobbying):** తమకు ప్రయోజనకరమైన విధానాలను రూపొందించేలా ప్రభుత్వ అధికారులను, ప్రజా ప్రతినిధులను ఒప్పించడం (Persuading).
3. **ప్రచారం (Propagandizing):** ప్రజాభిప్రాయాన్ని (Public Opinion) ప్రభావితం చేయడం ద్వారా పరోక్షంగా ప్రభుత్వంపై ప్రభావం చూపడం.

3. ఒత్తిడి సమూహాల లక్షణాలు (Characteristics)

- **నిర్దిష్ట ప్రయోజనాలు:** ఇవి నిర్దిష్ట ప్రయోజనాల ఆధారంగా ఏర్పడతాయి.
- **ఆధునిక & సంప్రదాయ పద్ధతులు:** రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చడం వంటి ఆధునిక పద్ధతులతో పాటు, కులం, మతం వంటి సంప్రదాయ అంశాలను కూడా వాడుకుంటాయి.
- **రాజకీయ పార్టీల లోపాలు:** రాజకీయ పార్టీల వైఫల్యాల కారణంగానే ఒత్తిడి సమూహాలు బలపడతాయి.
- **మారుతున్న చైతన్యం:** సమాజంలో వనరుల కోసం డిమాండ్ పెరగడం, ప్రజల్లో చైతన్యం

For Any Assistance what's app 8074932776

To join our whatsapp & telegram group:

https://targetgroups123.bio.link